

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 6 జూన్ 2024 12పేజీలు


## పెద్దపల్లి పార్లమెంట్ ఓటరు తీర్పు విలక్షణం..
# అంతు చిక్కని వైనం



- ఇక్కడ కొత్త వారికే అందలం
- కాంగ్రెస్ కంచుకోటను పదిలం చేసుకున్న గడ్డం వంశీకృష్ణ
- బిజెపి ఓటమికి కొంతమంది ముఖ్య నాయకులే కారణమా!?



సూర్య-గోదావరిఖని:
పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల ఓటరు తీర్పు నిత్యం విలక్షణంగా, అంతు పట్టని విధంగా ఉంటూ వస్తోంది. 1962లో పెద్దపల్లి పార్లమెంట్ స్థానం ఏర్పడినప్పటి నుంచి కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉంది. కానీ కొన్ని సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ ప్రజా సమితి, తెలుగుదేశం పార్టీ, తెలంగాణ రాష్ట్ర సమితి అభ్యర్థులు గెలుపొంది నప్పటికీ తిరిగి కాంగ్రెస్ తన కంచుకోటను పదిల పరుచుకుంది. 1962, 1967 ఎన్నికల్లో ఎం.ఆర్.కృష్ణ, 1971, 1977 ఎన్నికల్లో వి.తులసి రామ్, 1980 లో కె.రాజ మల్లు, 1984 లో జి.భూపతి, 1989, 1991, 1996 లో జి.వెం కటస్వామి (కాకా), 1998 లో డాక్టర్ సుగుణ కుమారి, 2004 లో కాకా, 2009లో వివేక్, 2014 లో బాల్క సుమన్, 2019 లో బోర్లకుంట వెంకటేష్ నేత ను ఇక్కడి ప్రజలు గెలిపించుకోవడం జరిగింది. అయితే ఇక్కడ ఎంపీగా గెలుపొందిన ప్రతి ఒక్కరూ స్థానికులు కాకపోవడం, ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చినప్పటికీ, పెద్దపల్లి పార్లమెంట్ ఓటర్లు మాత్రం వీరిని ఆశీర్వదించడం కొంత ఆశ్చర్యానికి గురిచేస్తుంది. 1989లో దివంగత నేత జి.వెంకటస్వామి(కాకా) కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన నాటినుండి పెద్దపెల్లి పార్లమెంట్ అంటేనే కాకా అడ్డా అనే స్థాయికి తీసుకువచ్చారు.

2 లో

## ప్రమాదాలు జరుగుతున్న పట్టింపేది..?

- అగ్గి అయితే బుగ్గి పాలు కావాల్సిందే
- ఉన్నది పాయే.. మళ్లీ రాదాయే
- ప్రతి ఏట లక్షల్లో నష్టపోతున్న అగ్ని ప్రమాద బాధితులు
- అగ్నిమాపక యంత్రం లేక అవస్థలు పడుతున్న ప్రజలు

సూర్య, రాయికల్
ప్రభుత్వాలు మారుతున్న,పాలకులు మారుతున్న రాయికల్ మండలంకు అగ్నిమాపక యంత్రం మాత్రం రావడం లేదు.అగ్గి అయితే బూడిద కావాల్సిందే తప్ప మిగిలేది ఏమీ లేదు. ప్రతి ఏటా లక్షల విలువ చేసే ఆస్తులను అగ్ని ప్రమాదాలతో నష్టపోతున్న ,తరచూ అగ్ని ప్రమాదాలు జరుగుతున్న అటు అధికారులకు గాను ఇటు పాలకుల గాను పట్టింపు లేదని మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

2 లో





# సలాం పోలీస్....

- ఎన్నికల షెడ్యూల్ విడుదల నుండి రికామ్ లేని ఖాకీలు..
- మండుటెండను సైతం లెక్క చేయకుండా భద్రత...
- సమస్యాత్మక ప్రాంతాలలో డేగ కన్ను....
- అవాంఛనీయ ఘటనలు లేకుండా ఎన్నికలు పూర్తి...

2 లో

సూర్య పెద్దపల్లి ప్రతినిధి
సార్వత్రిక ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సామరస్యంగా ఎన్నికలు పూర్తి కావడంలో పోలీసులు కీలక పాత్ర పోషించగా పలువురు సలాం పోలీస్ అంటూ కితాభిస్తున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ, నిన్న ముగిసిన పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడం లక్ష్యంగా పోలీసులు కట్టుదిట్ట భద్రత చర్యలు చేపట్టారు.







# పెద్దపల్లి పార్లమెంట్ ఓటరు తీర్పు విలక్షణం.. అంతు చిక్కని వైనం

**సూర్య-గోదావరిఖని:**
కానీ 1998 లో డాక్టర్ సుగుణ కుమారి గెలవడం, ఆ తర్వాత 2004 కాకా మళ్లీ గెలిచి, 2009 లో తన తనయుడు వివేక్ ను ఎన్నికల బరిలోకి దింపి విజయాన్ని సొంతం చేసుకున్నారు. కానీ అనూహ్యంగా 2014 ఎన్నికల్లో కాకా వారసుడు వివేక్ ఓడిపోవడం, టిఆర్ఎస్ నుండి పోటీచేసిన బాల్క సుమన్ గెలుపొందడం పై అప్పుడు పెద్ద చర్చ జరిగింది. అసలు బాల్క సుమన్ అనే వ్యక్తి పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం ప్రజలకు ఏ మాత్రం కూడా తెలియని వ్యక్తి, కేవలం టిఆర్ఎస్ పార్టీ గాలిలో గెలిచాడు అనేది అందరికీ తెలిసిందే. అలాగే 2019 ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీలో ఉన్న బోర్లకుంట వెంకటేష్ నేతను ఉన్నట్టుండి టిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించడం, వెంటనే అతనికి ఎంపీ టికెట్ డిక్లేర్ చేయడం, వివేక్ కు మొండి చేయి ఇవ్వడం చకచగకా జరిగిపోయింది. ఆ ఎన్నికల్లో వివేక్ పోటీకి దూరంగా ఉండటంతో వెంకటేష్ నేత గెలుపొందారు. ఇప్పుడు తాజాగా మే 13న జరిగిన ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులను పరిశీలిస్తే బీఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసిన కొప్పుల ఈశ్వర్ రామగుండం నియోజకవర్గానికి చెందిన వ్యక్తి కావడంతో పాటు, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేయడమే కాకుండా 20 ఏళ్ల పాటు ఎమ్మెల్యేగా ఉన్నారు. బిజెపి అభ్యర్థి శ్రీనివాస్ గోమాసే మంథని నియోజకవర్గానికి చెందిన వ్యక్తి కావడంతో పాటు, అంబేద్కర్ ఐడియాలజీ ఉన్న వ్యక్తి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ స్థానికుడు కాకపోయినప్పటికీ, పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఉండడం, అతని తండ్రి వివేక్, పెదనాన్న వినోద్ ఎమ్మెల్యేలుగా ఉండడం, మంత్రి శ్రీధర్ బాబు ఎలాగైనా వంశీకృష్ణను గెలిపించుకుంటామని చెప్పడంతో పార్లమెంట్ ఓటర్లు 1,31,364 ఓట్ల మెజారిటీతో గెలిపించుకోవడం చూస్తుంటే నిజంగా ఇక్కడి ఓటర్ల నాడి అంతు చిక్కదు అనేది ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. బిజెపి పార్టీ అభ్యర్థి శ్రీనివాస్ గోమాసే సైతం ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చారనే చెప్పుకోవచ్చు. కానీ బిజెపి పార్టీలో ఉన్న కొంతమంది ముఖ్య నాయకులు పూర్తిస్థాయిలో పని చేయకపోవడం, పార్టీ హై కమాండ్ కూడా గ్రౌండ్ లెవెల్ లో ఏం జరుగుతుందో అనే విషయాలను తెలుసుకోవడంలో విఫలం కావడంతోనే ఓటమిని చవి చూడాల్సి వచ్చిందని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అంతేకాకుండా కొంతమంది ముఖ్య నాయకులను వివేక్ కొనుగోలు చేశారనే ఆరోపణలు సైతం ఉన్నాయి. ఇదిలా ఉండగా బిజెపి అభ్యర్థికి 3,44,223 ఓట్లు రావడం అంటే సాధారణ విషయం కాదని, భవిష్యత్తులో ఇది గెలుపుకు నాంది అవుతుందంటూ పలువురు భావిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణకు 4,75,587 ఓట్లు వస్తాయని ఎవరూ ఊహించలేదు. కానీ పెద్దపల్లి పార్లమెంట్ ఓటర్ల తీర్పు విలక్షణంగా, అంతు చిక్కని వైనం గా ఉంటుంది అనడానికి ఇదే నిదర్శనం. మొత్తానికి గడ్డం వంశీకృష్ణ కాంగ్రెస్ కంచుకోట పెద్దపల్లి పార్లమెంట్ స్థానాన్ని వశం చేసుకోవడంతో ఆ పార్టీ శ్రేణుల ఆనందోత్సాహాలకు అవధులు లేకుండా పోయాయి. వంశీకృష్ణ గెలుపుతో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ దంపతులు పుత్రోత్సాహములో మునిగిపోయారు.

# ప్రమాదాలు జరుగుతున్న పట్టింపేది..?

**సూర్య, రాయికల్**
ప్రకృతి అగ్ని రూపంలో దహించి వేయడంతో,అడ్డుకోవడానికి ఏమీ లేక,నిస్సహాయ స్థితిలో ఓ పక్క ఆస్తులను, మరోపక్క పచ్చని పంట పొలాలను, పశుగ్రాసాలను మరెన్నో వస్తువులను కోల్పోతున్నారు.ప్రకృతి వైపరీత్యాలను ఎవరు కూడా ఆపలేరు కానీ ప్రత్యామ్నాయ చర్యలు మాత్రం ఏర్పాటు చేయడంలో అధికారులు,పాలకులు విఫలమవుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.జగిత్యాల జిల్లాలో అతిపెద్ద మండలం గా పేరుగాంచి, మున్సిపల్ గా ఏర్పడిన రాయికల్ మండలంనకు ఇప్పటికీ అగ్నిమాపక యంత్రం లేకపోవడం వల్ల పట్టణ మండల ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు.ఏళ్ల నుండి రాయికల్ మండలంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రజల నుండి వినతులు వెలువడుతున్న పాలకుల్లో మాత్రం చలనం లేకపోయింది.ప్రతి ఎన్నికలప్పుడు రాయికల్ మండలంలో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని వివిధ పార్టీల నాయకులు హామీలు ఇస్తున్నప్పటికీ,వాటినీ ఆచరణలో పెట్టడం లేదు. దీంతో అగ్నిమాపక కేంద్రం రాయికల్ మండలం కు కలగా మిగిలిపోతుంది.

**కేంద్రం వస్తే.. సేవలు ఎన్నో..**

రాయికల్ పట్టణంతోపాటు మండలంలో 32 గ్రామాలు ఉండగా,వ్యాపార వాణిజ్య కేంద్రంగా రాయికల్ పట్టణం విలసిల్లుతుంది.దీనికి అనుగుణంగానే రాయికల్ పట్టణం కు సరిహద్దు మండలాలైన మల్లాపూర్,మేడిపల్లి,కోరుట్ల, సారంగాపూర్,ఖానాపూర్ మండలాలకు కేంద్ర బిందువుగా నిలుస్తున్నది. దీంతో రాయికల్ మండలం నకు అగ్నిమాపక కేంద్రంను కేటాయించి, సిబ్బందిని నియమించి,సేవలు ప్రారంభిస్తే చుట్టుప్రక్కల మండలాల గ్రామాల ప్రజలకు సైతం సేవలు అందివ్వ వచ్చు.

**ఉన్నది కాపాడక పాయే.. వచ్చేది తేకపాయే**

గతంలో రాయికల్ మండలం నకు కేటాయించిన అగ్నిమాపక కేంద్రం పాలకుల నిర్లక్ష్యం వల్ల తరలిపోయింది. దాదాపు 15 సంవత్సరాలు గడుస్తున్నది.పాలకులు మారుతున్న,ప్రభుత్వాలు మారుతున్న మళ్లీ మండలానికి అగ్నిమాపక కేంద్రం మాత్రం పాలకులు తేవడం లేదు.దీంతో మండల ప్రజలు ఉన్నదాన్ని కాపాడక పాయే, వచ్చే దాన్ని తేకపాయే అని, పాలకుల పనితీరు పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**ఉద్యమాలు వినతులు చేసిన ప్రయోజనం లేదు.**

గతంలో అగ్నిమాపక కేంద్రం తరలిపోయిన తర్వాత ప్రజా చైతన్య వేదిక ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టినప్పటికీ, గతంలో రాయికల్ మండల పరిషత్ సభ్యులు, సర్పంచులు అప్పటి హోం శాఖ మంత్రి నాయిని నరసింహారెడ్డిని కలిసి వినతి పత్రం అందించినప్పటికీ పాలకుల్లో మాత్రం చలనం రాలేదు.జగిత్యాల నియోజకవర్గం ప్రతి నాయకునికి వెన్నెముకగా నిలుస్తున్నారు రాయికల్ మండల ఓటర్లు. ఎన్నికలు వచ్చినప్పుడు మండల ప్రజలకు మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకుంటున్నారు తప్ప పాలకులు ప్రజలకు కావలసిన అవసరాలు తీర్చడం లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

**నిరుపయోగంగా అగ్నిమాపక భవనం.**

రాయికల్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో అగ్నిమాపక వాహనం కోసం కేంద్రాన్ని నిర్మించారు.కానీ వాహనం లేకపోవడంతో అది నిరుపయోగంగా మారిపోయింది.ఎప్పుడు వాహన వస్తుందో ఎప్పుడు ఆ కేంద్రానికి కలవస్తదో అని మండల ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు,అధికారంలో ఉన్న పాలకులు స్పందించి రాయికల్ మండలంనకు అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు అయ్యేలా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని మండల ప్రజలు కోరుతున్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ - ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**
పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు.సిరిసిల్ల పట్టణంలోని రగుడు చౌరస్తా నుండి బతుకమ్మ ఘాట్ వరకు సాగిన సైకిల్ ర్యాలీలో పాల్గొన్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ బతుకమ్మ ఘాట్ వద్ద మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలు పెంచడం ద్వారా భావితరాలకు కాలుష్యరాహిత సమాజాన్ని అందించేందుకు కృషి చేయాలి



అన్నారు. స్వచ్ఛమైన,అహ్లాదకరమైన వాతావరణం సృష్టించేందుకు మొక్కలు నాటాలన్న ఆయన,నాటిన ప్రతి మొక్కను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. జీవకోటి మనుగడకు ప్రకృతి సమతుల్యతను కాపాడాలని ఆయన అన్నారు. భూమి పై పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించేందుకు, ప్రాణ వాయువు అయిన ఆక్సిజన్ శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయని, మొక్కల పెంపకం ద్వారా పక్షులు ఇతర జీవరాశుల మనుగడ సాధ్యమవుతుందని వెల్లడించారు.సైక్లింగ్, వ్యాయమం చేయడం వల్ల ఆరోగ్యవంతమైన శరీరాన్ని పొందవచ్చునని , ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఒక గంట సేపు సైక్లింగ్ , వ్యాయమం చేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య,డిఎస్పీ నాగేంద్రాచరి, సి.ఐ లు రఘుపతి, శ్రీనివాస్ గౌడ్,వీరప్రతాప్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఆర్.ఐ లు యాదగిరి, రమేష్, ఎస్.ఐ లు , సిబ్బంది, పాల్గొన్నారు.



## సలాం పోలీస్....

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదల నాటి నుండి కౌంటింగ్ పూర్తి అయ్యేవరకు ఖాకీలు రికామ్ లేకుండా శ్రమించారు. భగభగలాడే భానుడిని సైతం లెక్కచేయకుండా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లు చేశారు.ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు సమస్యాత్మక గ్రామాలను జల్లెడ పడుతూ డేగ కన్ను వేశారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఎస్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో కమిషనరేట్ వ్యాప్తంగా పోలీసులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎన్నికల కు విఘాతం కలిగించే వారిపై నిఘా పెంచారు. మావోయిస్టు ప్రాబల్య ప్రాంతాలలో కూంబింగ్ చేపడుతూ అనుమానత వ్యక్తులను ఎప్పటికప్పుడు అదుపులోకి తీసుకొని విచారించారు. రౌడీ షీటర్లను బైండోవర్ చేస్తూ హద్దు దాటకూడదని హెచ్చరికలు జారీ చేశారు. రాష్ట్ర, జిల్లా సరిహద్దు ప్రాంతాలలో ఇంటిగ్రేటెడ్ చెక్పోస్టులు ఏర్పాటు చేసి అక్రమ నగదు, మద్యం తరలింపు పై ఉక్కు పాదం మోపారు.పెట్రోలింగ్ పార్టీలు, క్విక్‌రియాక్షన్ విభాగాలు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రవర్తన నియామవళిని పటిష్టంగా అమలు చేశారు. 671కేసుల్లో 1444 మందిని బైండోవర్ చేశారు. కమిషనరేట్ లో ఉన్న అధికారులు, సిబ్బంది, మహిళా సిబ్బంది, కమీషనరేట్ స్థానిక సాయుధ బలగాలు, హోంగార్డులు, ట్రైనింగ్ కానిస్టేబుళ్లు, ట్రైనింగ్ సిబ్బంది, కేంద్ర బలగాలు బి ఎస్ ఎఫ్, సీఆర్ పి ఎఫ్, సిబ్బందితో లోక్ సభ ఎన్నికలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## ఇండియా కూటమి దే నైతిక విజయం

**ప్రజామిత్ర రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్...**

**సూర్య కరీంనగర్ టౌన్**



పార్లమెంట్ ఎన్నికల్లో దేశంలో ఇండియా కూటమిదే నైతిక విజయం అని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ అన్నారు. బుధవారం స్థానిక ప్రెస్ భవన్లో ఆయన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజామిత్ర మొదటి నుంచి ఈ దేశానికి ఇండియా కూటమి, కూటమిలోని పార్టీలైన కాంగ్రెస్, సమాజ్ వాది పార్టీ, తృణముల్ కాంగ్రెస్, నేషనల్ లిస్ట్ కాంగ్రెస్ పార్టీ, డీఎంకే, హాఆమ్ ఆద్మీ పార్టీల నాయకత్వం అవసరం ఉన్నదని చెప్తూ వస్తున్నామన్నారు. ఆ ప్రకారంగానే ఎన్డీఏ కూటమికి 293 సీట్లు, ఇండియా కూటమికి 223 సీట్లు రావడం జరిగిందన్నారు. మేం గతంలో ఇండియా కూటమికి 300 సీట్లు వస్తాయని చెప్పడం జరిగింది . ఈ 60 నుంచి 70 సీట్లు తారుమారు ఎందుకు జరిగిందంటే గత బిజెపి కేంద్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్బంధాన్ని ప్రతిపక్ష పార్టీలపై సృష్టించింది అన్నారు. నిర్బంధాలను రాజకీయ మాయలను అధిగమించి భారత దేశ ప్రజలు విన్నుతమైనతీర్పు ఇచ్చి ప్రజాస్వామ్య పరిరక్షణకు దోహద పడుతున్నందుకు భారతదేశ ప్రజల గొప్పతనంగా భావిస్తున్నామన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ కు బిజెపికి పట్టం కట్టారని చెప్పారు. బిఆర్ఎస్ కు మాత్రం గుండు సున్నా ఇచ్చి కేసీఆర్, కేటీఆర్ ల అహంకారాన్ని నిలువరించారన్నారు. ఈ మీ డియా సమావేశంలో బోయిన్పల్లి చంద్రయ్య, బాపు రెడ్డి, రామ్ రెడ్డి లు పాల్గొన్నారు

## తాటి చెట్టు నుండి పడి గీతా కార్మికుడికి గాయాలు

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు ఉల్లాల చిన్న ఐలయ్య తాటి చెట్టు నుండి పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. తోటి గీతా కార్మికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం రోజువారి కుల వృత్తిలో భాగంగా బుధవారం కల్లు గీయడానికి తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడ్డాడు. ప్రమాదాన్ని గమనించిన తోటి గీతా కార్మికులు స్పందించి వెంటనే హుటహుటిన జమ్మికుంటలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కుడి కాలు తొంటి ఎముక విరిగి తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రేక్కాడితే గాని డొక్కనిండని నిరుపేద బాధిత గీత కార్మిక కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గౌడ సంఘం నాయకులు, గీతా కార్మికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



సూర్య

www.suryaa.com

జగిత్యాల

గురువారం 6 జూన్ 2024




# ఫీజుల బోర్డు పెట్టని కళాశాలల పై చర్యలు తీసుకోవాలి

**సూర్య జగిత్యాల**

ఫీజుల బోర్డులు పెట్టని ఇంటర్మీడియట్ కలశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య జగిత్యాల జిల్లా సమితి ఆధ్వర్యంలో బుధవారం ఇంటర్ విద్యాధికారి కార్యాలయం లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సమీర్, అక్రమ్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, ప్రైవేట్, కార్పోరేట్ కళాశాలల్లో వసూలు చేస్తున్న అధిక ఫీజులను నియంత్రించి, జిల్లాలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల సమస్యలు పరిష్కరించి, ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులు భర్తీ చేసే విధంగా చర్యలు చెప్పటాలన్నారు. పేద



మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వ కళాశాలలు అభివృద్ధి పరచాలని ఆ దిశగా అధికారులు కృషి చేసి ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో సైన్స్ విద్యార్థులకు లాబ్స్, ఆధునిక టెక్నాలజీకి అనుగుణంగా కంప్యూటర్స్ లాంటి పరికరాలను అందుబాటులో ఉంచి నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అట్లాగే ఇష్టను సారంగా ఫీజులు వసూలు చేస్తున్నారు కనీసం ఫీజుల బోర్డు ఎక్కడ ఏర్పాటు చేయడం లేదు పిల్లలకు ప్లే గ్రౌండ్, పియిటీలు లైబ్రరీ లు కూడా లేరని ఆరోపించారు.ప్రభుత్వ కళాశాలలు బలోపేతం చెయ్యక నిమ్మకు నీరెత్తినట్లు ప్రభుత్వం అధికారులు వ్యవహరిస్తే ఏఐఎస్ఎఫ్ ఉద్యమ కార్యాచరణ సిద్ధం చేసుకుని దశలవారీగా ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వ విద్యను కాపాడి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న జూనియర్ కళాశాలల పై చర్యలు తీసుకునే వరకు ఉద్యమం కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జగిత్యాల జిల్లా కార్యదర్శి అక్రమ్ మాలిక్, అధ్యక్షులు సమీర్, పట్టణ అధ్యక్షులు శివ సాయి రెడ్డి, నాయకులు విజయ్, అనిల్ కుమార్, రాహుల్, నాగరాజు, రామస్వామి, నాయకర్ అనిల్ పాల్గొన్నారు.

## జగిత్యాలలో బిజెపి సంబరాలు

**సూర్య జగిత్యాల**



భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులుగా రెండోసారి ధర్మపురి అరవింద్ ఎన్నికై భారతీయ జనతా పార్టీ తెలంగాణలో 8 సీట్లు సాధించిన సందర్భంగా జగిత్యాల పట్టణంలోని తహ సిల్ చౌరస్తా వద్ద బుధవారం బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు మాట్లాడుతూ నరేంద్రమోదీని ఆశీర్వదిస్తూ ధర్మపురి అరవింద్ ని మరోసారి భారీ మెజారిటీతో ఎంపీగా గెలిపించిన పార్లమెంట్ ప్రజలకు, జగిత్యాల నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. పార్లమెంట్ మొత్తంగా జగిత్యాల నియోజకవర్గంలో కూడా ఈసారి మహిళలు ఎక్కువగా ఓటింగ్ పక్రియలో పాల్గొన్నారని, నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్రంలో ప్రవేశపెట్టిన నారీ శక్తి వందన్ బిల్లుకి అభినందన గా వారు పెద్ద ఎత్తున ఆశీర్వదించారన్నారు. వారికి యువత కూడా పెద్ద ఎత్తున బిజెపి వైపు మొగ్గు చూపడం జరిగింది. అరవింద్ అన్న మాట ప్రకారం పసుపు బోర్డు తీసుకొని వచ్చారు వారి కృతజ్ఞతని ఓట్ల రూపంలో అందించి ఆశీర్వదించారని, పార్లమెంట్ మొత్తంలో పెద్ద ఎత్తున రైతులు అరవింద్ కు మద్దతు ఇచ్చారని తెలిపారు. జగిత్యాల నియోజకవర్గంలొ ఎమ్మెల్యే ఎలక్షన్లో 43,000 వేల ఓట్లు అందించారు. ఇప్పుడు ఆ సంఖ్య దాదాపు 75 వేల ఓట్లకు చేరింది అంటే బిజెపి జగిత్యాల నియోజకవర్గంలో బలపడుతూ ప్రజల ఆమోదాన్ని నమ్మకాన్ని కూడగట్టుకుంటుందన్నారు. తప్పకుండా జగిత్యాల అభివృద్ధి చేయించే బాధ్యత తీసుకుంటాం, బూత్ సాయి కార్యకర్తల నుండి పదాధికారుల వరకు ప్రతి ఒక్కరు ఎంతో కష్టపడి పార్టీకి అరవింద్ కి ఘన విజయాన్ని అందించారన్నారు.

## బీసీజీ టీకాతో టీబీ నిర్మూలన

**- జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్**

**సూర్య జగిత్యాల**



పెద్దల బీసీజీ టీకాతో టీబీ వ్యాధి పూర్తి నిర్మూలన సాధ్యమవుతుందని, బిసిజి టీకాపై అధ్యయనానికి రాష్ట్ర వ్యాప్తంగా 17 జిల్లాలను ఎంపీక చేయగా జగిత్యాల జిల్లా ఎంపికైందని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ అన్నారు.జగిత్యాల పద్మనాయక కల్యాణ మండపంలో బుధవారం జిల్లాలోని వైద్యాధికారులు, ఆరోగ్య పర్యవేక్షకులు, ఇతర సిబ్బందికి బీసీజి టికా పై అవగాహన, శిక్షణ, అధ్యయనం కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో నిబంధన మేరకు గుర్తించిన వారికే బీసీజి టీకా వేయడం జరుగుతుందని ప్రతి మండలంలో ఇంటింటి సర్వే నిర్వహించి బీసీజీ టికా లబ్ధిదారులను గుర్తిస్తామన్నారు. జిల్లాస్థాయిలో శిక్షణ అనంతరం మండల స్థాయిలో వైద్య సిబ్బందికి శిక్షణ కార్యక్రమం ఉంటాయని ఆయన పేర్కొన్నారు.బీసీజీ టీకా ఉపయోగాలు, నిర్వహణ తదితర అంశాలపై ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధులు శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధులు డాక్టర్ విష్ణు, ఆదిత్య , అతుల్ నగిమే , ప్రోగ్రాం అధికారులు డా. సమీయొద్దీన్, డా. ఆకుల శ్రీనివాస్, డా . ఎమ్. జైపాల్ రెడ్డి జిల్లాలోని వైద్యాధికారులు, ఎం ఎల్ హెచ్ పి లు, సూపర్ వైజర్స్, సిబ్బంది తదితరులున్నారు.

## ప్రజా సమస్యలనుతీర్చేందుకు ప్రతి ఒక్కరం కృషి చేస్తాం

**-బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్**

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల నియోజకవర్గం లో ప్రజల సమస్యలను తీర్చేందుకు ప్రతి ఒక్కరం కృషి చేస్తామని బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్ అన్నారు. బుధ వారం పట్టణంలోని ఆయన కార్యాలయంలో జరిగిన బిజెపి నాయకులు, వివిధ బూత్ స్థాయి నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలలో పోటీ చేసిన బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ ను నియోజకవర్గ ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించిన సందర్భంగా ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మెజారిటీ ఇచ్చిన కోరుట్ల నియోజకవర్గ ప్రజలకు ఏ సమస్య వచ్చినా కార్యకర్తలందరూ కలిసికట్టుగా ఉండి ఎంపీ అరవింద్ సహకారంతో సమస్యలు తీర్చాలని అన్నారు. ఈ ఎన్నికలలో గత ఎమ్మెల్యే ఎన్నికల ఓట్ల కంటేఅరవింద్ కు 30 వేల మెజారిటీని అధికంగా ఇచ్చారని ఇలాగే ప్రతి కార్యకర్త పనిచేస్తే పార్టీ మరింత బలపడుతుందని అన్నారు. పార్టీకి పనిచేసిన ప్రతి ఒక్కరిని ఎంపీ అరవింద్ సహకారంతోఆదుకుంటామన్నారు. ఈ సమావేశంలో కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, తిరుమల వాసు, కస్తూరి లక్ష్మీనారాయణ, ఎల్లాల నారాయణరెడ్డి, ఎర్రరాజేందర్, బెక్కెం అశోక్, నాయకులు ఉన్నారు.

## బస్సు కింద పడి బాలుడు మృతి

**సూర్య జగిత్యాల**

బస్సు కింద పడి ఓ బాలుడు మృతి చెందిన ఘటన జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఓ బాలుడు (4) ఇంటి నుంచి ఒక్కసారిగా బయటకు వచ్చాడు. ఈ క్రమంలో జగిత్యాల నుంచి కొత్తపేటకు వెళ్తున్న బస్సు చక్రాల కింద బాలుడు పడటంతో నుజ్జునుజ్జయి బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు.

## పర్యావరణ రక్షణతోనే ప్రజా ఆరోగ్యం

**- సీనియర్ సివిల్ జడ్జ్ కె. ప్రసాద్..**

**సూర్య మెట్‌పల్లి:-**

పర్యావరణ రక్షణతోనే ప్రజలు,సమాజం ఆరోగ్యంగా ఉంటుందని మెట్‌పల్లి మండల లీగల్ సర్వీసెస్ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జ్ కె.ప్రసాద్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం మెట్‌పల్లి కోర్టులో ఏర్పాటు చేసిన ప్రత్యేక హరితహారం కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా ఆరోగ్యం సరిగ్గా లేకపోతే సామాజికంగా ఘర్షణ వాతావరణం ఏర్పడుతుందన్నారు. సమాజంలో ఘర్షణలు, నేరాలు లేని వాతావరణానికి అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, ఉపాధ్యక్షుడు ఎలుముల రాంబాబు, ప్రధాన కార్యదర్శి తునికి వేణుగోపాల్, న్యాయవాదులు గంధ్ర ప్రవీణ్ రావ్, కోటగిరి వెంకటస్వామి,గడ్డం శంకర్ రెడ్డి, బద్దం లక్ష్మారెడ్డి, బోద లక్ష్మణ్, బెజ్జరాపు ప్రవీణ్, వేముల సునీల్, ఓగులపు శేఖర్, బక్కూరి రమేష్, కోట రాజారెడ్డి, జేడీ సుధాకర్, ఉడుత ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి...

**- మున్సిపల్ కమిషనర్ మోహన్**

**సూర్య మెట్‌పల్లి:-**

పట్టణ ప్రజలు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు. బుదవారం పర్యావరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని మున్సిపల్ ఆవరణలో మొక్కలు నాటారు. భావితరాలకు మంచి పర్యావరణాన్ని అందజేయాలంటే మొక్కలు నాటాలని, ప్రతి ఒక్కరూ జన్మదినం, వివాహ వార్షికోత్సవం సందర్భంగా మొక్కలను బహుమతిగా అందజేసి వారితో నాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకటలక్ష్మి, ఏఈ అరుణ్ కుమార్, ఆర్వో ఉమాదేవి, ఆర్ఐ అక్షయ్, టి ఓ నరేష్, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, జూనియర్ అసిస్టెంట్లు సంధ్య, ప్రసాద్, మధులత, సంతోష్, విజయ్, వెంకటేష్, సోమిడి శివ, గంగరాణి, పల్లవి, శ్రీకాంత్, అనిల్, నరేష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





## అవార్డు అందుకున్న మున్సిపల్ కమీషనర్

**సూర్య, కోరుట్ల టౌన్**

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ గ్రీన్ చాంపియన్ అవార్డులు బుధవారం ప్రధానం చేయగా కోరుట్ల మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి అవార్డును అందుకున్నారు. ఈ అవార్డును హైదరాబాద్ లో ఐఏఎస్ వాణీ ప్రసాద్, ప్రిన్సిపల్ సెక్రెటరీ చేతుల మీదుగా ఆయన గ్రీన్ చాంపియన్ అవార్డును అందుకొన్నారు.

## కోరుట్లలో దొంగతనం

**సూర్య -కోరుట్ల**

కోరుట్ల పట్టణంలోని కల్లూరు రోడ్డు ఆనంద్ నగర్ లో నివాసముంటున్న పందిరి మురళి-కవిత దంపతులు మంగళవారం సాయంత్రం ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్లారు. రాత్రి తాళం వేసి ఉన్న దానిని గమనించిన దొంగలు తాళం పగలగొట్టి ఇంట్లో నుండి తులం నార బంగారం ,ఐదు తులాల వెండితోపాటు లక్ష రూపాయల నగదును అపహరించుకు పోయారు. పందిరి మురళి బుధవారం ఇంటికి వచ్చేసరికి ఇంట్లో ఉన్న వస్తువులు చిందర వందరగా ఉండడంతో పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఎస్ఐ కిరణ్ కుమార్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫింగర్ ప్రింట్లను తీసుకొని విచారణ చేపట్టారు.

# ప్రతి చెట్టు భావితరాలకు ఉపయోగపడుతుంది

## - ఏపీఏ జిఎం కొప్పుల వెంకటేశ్వర్లు

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రతి చెట్టు భావితరాలకు ఉపయోగపడుతుందని ఏపీఏ జిఎం కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏ.ఎల్.పీ గనీ ఆవరణ లో జరిగిన కార్యక్రమము నందు పర్యావరణ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ఏ.పీ.ఏ ఏరియా జనరల్ మేనేజర్ కె.వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం గని ఆవరణ లో మొక్కలను నాటారు.సింగరేణి సంస్థ



చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్ పర్యావరణం పై విడుదల చేసిన సందేశ పత్రాన్ని అందరికీ అందజేసి,చదివి వినిపించారు.ఈ సందర్భంగా జీ.ఎం మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని, మనమంతా ఒక్కటై రాబోయే తరాలకు మంచి ప్రకృతినీ అందించడానికి కృషి చేయాలని ప్రతి ఒక్కరు మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రాజెక్ట్ అధికారి కె.నాగేశ్వర రావు, ప్రాజెక్ట్ ఇంజినీర్ టి. రఘు రాం, ఎస్ వో ఎం లు కె. జనార్ధన్, ఎం.తిరుపతి తో పాటు ఇతర అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ మద్దతు తో బిజెపికి భారీ ఓట్లు

## -ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల రాజేందర్

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



ఎమ్మార్పీఎస్ మద్దతుతోటే బిజెపికి మండలంలో భారీ ఓట్లు పడ్డాయని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల రాజేందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఏబిసిడి వర్గీకరణకు సానుకూలంగా ఉండడంతో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మాదిగ సామాజిక వర్గం తో పాటు 59 ఉప కులాలను బిజెపికి ఓటు ఓటు వేయాలని ప్రకటించడంతో మండలంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా బిజెపికి ఓటు బ్యాంకు గణనీయంగా పెరిగి ఎనిమిది ఎంపీ సీట్లు గెలుచుకోగలిగిందన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వెయ్యి ఓట్లనుదాటని బిజెపి ఎనిమిది వేల 43 ఓట్లు బిజెపికి రావడం జరిగింది అన్నారు. మందకృష్ణ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ నాయకుల మందరం గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహించడం జరిగిందన్నారు.బిజెపికి ఓట్లు వేసిన వారందరికీ ఎమ్మార్పీఎస్ తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో కోండ్ర వివేక్, కనుకుంట్ల ఆకాష్, శంకర్, రమేష్, సాగర్, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 11,12 వ తేదీలలో ఆ విస్కృత్ -2024

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీలోని మంథని జె.ఎన్.టీ.యూ కళాశాల లో బుధవారం ఆవిష్కృత్-2024 బ్రోచర్ ను ప్రిన్సిపాల్ డా.చెరుకు శ్రీధర్ రెడ్డి ఆవిష్కరించారు. ప్రతి ఏటా రెండు రోజుల పాటు టెక్నికల్, నాన్ టెక్నికల్ ఫెస్ట్ ను నిర్వహిస్తారు. ఇందులో భాగంగా జూన్-11,12వ తేదీ లలో ఫెస్ట్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీధర్ రెడ్డి తెలిపారు. టెక్నికల్ లో భాగంగా మోడల్ మేకింగ్, పీపీటి, డ్రోన్ అసెంబ్లింగ్, సర్వేయింగ్, కాంక్రీట్ డిజైన్, ప్రాజెక్టు ఎక్సుపో, స్క్రంబలోడ్ కోడ్, కోడ్ కింగ్, రిలే కోడ్, మెజ సిల్వర్, టెక్ టానింగ్ మెమ్స్, సబ్ స్టేషన్ ఎక్స్పో, ఎక్స్ప్లోరింగ్,క్విజ్, మైన్ ఎక్స్ప్లోరియా, జియో ఓరియల్,ప్రహేలిక, ఫ్రాస్ న్యూట్రల్ లాంటివి ఉంటాయన్నారు. నాన్ టెక్నికల్ లో టగ్ ఆఫ్ వార్, సాంగ్ డెడికేషన్, స్టాండ్ అవుట్, షూటింగ్ మానియా, ఫిష్ స్పా, ఎస్కేప్ రూమ్, స్నేక్ అండ్ లాడర్,రోజ్ డెడికేషన్ లాంటివి ఉన్నాయన్నారు. చివరి రోజున సాంస్కృతిక కార్యక్రమాలైనా మ్యూజిక్ పర్ఫామెన్స్, ఫ్లాష్ బాబ్, డాన్సులు, డ్రామా,పోయెట్రీ ఉంటుందన్నారు. ఈఈఈ విభాగ అధిపతి ఆర్. దుర్గారావు, స్టూడెంట్స్ ఆర్డినేటర్స్ ఏ. మేఘన, పి. విశిష్ట,ఎస్. సింధూ రెడ్డి, ఎస్ మానస, జీ.కౌశిక్, ఎం చైతన్య విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐసెట్ పరీక్షకు 280 మంది విద్యార్థుల హాజరు

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్రంలో ఎం.బీ.ఏ, ఎం.సీ.ఏ కోర్సుల్లో చేరేందుకు విద్యార్థులు రాసే ఐసెట్ ప్రవేశ పరీక్ష బుధవారం సెంటినరీ కాలనీలోని మంథని జె.ఎన్.టీ.యు ఇంజినీరింగ్ కళాశాల లో ప్రారంబమైంది. రెండు రోజుల పాటు జరిగే ఆన్లైన్ ప్రవేశ పరీక్ష లో మొదటి రోజున ఉదయం 150 మందికి 139 మంది హాజరు కాగా, 11 మంది గైర్హాజరు అయ్యారని, మధ్యాహ్నం 150 మందికి 9 మంది గైర్హాజరు కాగా 141 మంది పరీక్ష రాసినట్టు ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి తెలిపారు. పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించేందుకు శతవాన యూనివర్సిటీ కి చెందిన అధ్యపుకురాలిని అబ్జర్వర్ గా నియమించారు. మధ్యాహ్నం ఫ్లయింగ్ స్క్వాడ్ మూడు ల్యాబ్ ల్లో జరుగుతున్న పరీక్షలను తనిఖీ చేశారు. విద్యార్థులు నిర్ణీత సమయం లో పరీక్ష కేంద్రానికి చేరుకున్నారని ప్రిన్సిపాల్ తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**సూర్య, మంథని**



పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు.మంథనిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించు కొని ఎన్ఎస్ఎస్ మరియు ఐక్యుఏసి విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వాతావరణం లో విపరీతంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలను తగ్గించాలంటే మొక్కలు నాటడమే ఏకైక మార్గమని, ఇటీవల కాలంలో వాతావరణం లో ఉష్ణోగ్రతలు పెరగ డానికి కారణం తగిన నిష్పత్తిలో మొక్కలు లేకపోవడమే అని అందరూ గ్రహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సతీష్ ,అమర్నాథ్ ,ముకుందం, రజిత, మానస బోధనేతర సిబ్బంది అశోక్ ,సుధాకర్, రాజు ,సురేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వంశీ గెలుపుతో మొక్కులు తీర్చుకున్న గుండేటి

**సూర్య, ఓదెల**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఓదెల మల్లికార్జున స్వామి ఆలయంలో మొక్కు చెల్లించుకున్న కాంగ్రెస్ నాయకులు గుండేటి ఐలయ్య యాదవ్ పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ భారీ మెజార్టీతో గెలవడంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు స్వీట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఓదెల మల్లికార్జున స్వామి ఆలయంలో వంశీ కృష్ణ ఎంపీగా భారీ మెజారిటీతో గెలవాలని ముడుపు కట్టి మోక్కుకోవడం జరిగిందని, ఆయన బాడీ మెజారిటీతో గెలవడంతో బుధవారం రోజు స్వామి వారికి మొక్కులు చెల్లించామని తెలిపారు. ఎంపీ వంశీ కృష్ణకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు, నాయకులకు, ఓటు వేసిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఉద్యమకారుల సంక్షేమానికి వంశీకృష్ణ కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలకల కరుణాకర్ రెడ్డి , ఆకునూరి పురుషోత్తం రెడ్డి, రాములు, తాత ఐలయ్య, గడ్డం బన్నీ, మొగిలి సంపత్తి, మొగిలి కొమురయ్య మద్దూర్ రాజు చంద్రయ్య అగ్రహారం సంపత్, శ్రీనివాస్ , వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి అద్దె వాహనాల యజమానుల సమ్మె ప్రారంభం

**సూర్య సెంటినరీ కాలనీ**



సింగరేణి అద్దె వాహనాల యజమానులు బుధవారం సమ్మె ప్రారంబించారు.అద్దె వాహనాల యజమానులందరం సీఎంపీఎఫ్ సమస్యపై సుప్రీంకోర్టుని ఆశ్రయించడం జరిగింది. దానికి సింగరేణి కంపెనీ వారు మే-2023 నుండి మా యొక్క బిల్లులో 15% హెూల్డ్ లో పెట్టి 85 శాతం బిల్లు ఆడక్ పేమెంట్ కింద ఇవ్వడం జరిగిందని యజమానులు తెలిపారు.. తేదీ 16/4/2024 రోజున డైరీ నెంబర్ 47803/2023 సుప్రీంకోర్టు వారు ఆర్డర్ ఇచ్చినారు, కావున ఈ ఆర్డర్ కి కట్టుబడి మా ఓనర్లు అందరం ఏప్రిల్ -2024 నుండి సీఎంపిఎఫ్ కట్టుటకు సిద్ధంగా ఉన్నామనీ, కానీ మే 2023 నుండి మా బిల్లులో కట్ చేసినటువంటి 15 శాతం అడక్ పేమెంట్ డబ్బులను తిరిగి మాకు ఇప్పించగలని కోరుతున్నామనీ, సింగరేణిలో నడుస్తున్న 12,16,24 గంటల వాహనాలు డ్రైవర్లకు 12 గంటలు పని లేబర్ యాక్ట్ ప్రకారం లేనందున 8 గంటలకు మేము సీఎంపీఎఫ్ చెల్లించగలము, 26 రోజుల పని దినములు సీఎంపీఎఫ్ చెల్లించగలమని తెలియజేస్తున్నాము. కావున సమస్యను పరిష్కరించగలరని మా మనవి.

కొత్తగా పిలిచిన వాహన టెండర్లలో యూనిట్ ట్రేడ్ పెంచడం జరిగింది కానీ ప్రస్తుతం నడుస్తున్నటువంటి లైవ్ ఆర్డర్ వాహనంకు రేట్లు పెంచి ఇప్పించగలరని, అలాగే లైవ్ ఆర్డర్లు నడుచు వాహనములకు ఐదు సంవత్సరాల కాల పరిమితి ఇప్పించగలరని కోరారు. ఇట్టి సమస్యలను పరిష్కరించని యెడల కంపెనీలో మా వాహనములను నడిపే పరిస్థితి లేదు ఎందుకంటే వాహనాలకు సంబంధించిన ఫైనాన్స్ వారు తీసుకువెళ్లే పరిస్థితి వస్తుందని, కావున బుధవారం నుండి ఆల్ ఏరియా అర్ధవాహనాల యజమానులందరము కలిసి మా సమస్యలను పరిష్కరించే వరకు వాహనంలో నడిపే పరిస్థితి లేదు అని తెలిపారు.

# ఎంపీ గడ్డం వంశీకృష్ణ గెలుపుకు కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు

## -కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్

**సూర్య, మంథని**



పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ గడ్డం వంశీకృష్ణ విజయానికి కష్టపడ్డ మంథని మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు మండల పార్టీ అధ్యక్షుడు ఆయిల్ ప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశాడు. తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, యువ నాయకులు దుద్దిల్ల శ్రీను బాబు గార్ల నాయకత్వంలో పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ గడ్డం వంశి కృష్ణ గారి గెలుపుకు కష్టపడ్డ మంథని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు గౌరవ ప్రజా ప్రతినిధులకు ,ఎస్సీ సెల్, బిసి సెల్ ,మైనార్టీ సెల్ ,మహిళా విభాగం ,యూత్ కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాలకు సంబంధించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలను తెలియజేశాడు. మంథని నియోజవర్గంలో మంథని మండలం నుండి పార్లమెంట్ ఎంపీ గడ్డం వంశీకృష్ణ గారికి అధిక మెజారిటీ ఇచ్చిన ప్రజలకు మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశాడు.

# పవన్ కళ్యాణ్ అభిమానులు సంబరాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా 8 ఇంక్లైన్ కాలనీలో పవన్ కళ్యాణ్ అభిమానులు స్వీట్లు పంచి సంబరాలు జరిపారు. శ్రీ ఆంజనేయ పుత్ర చిరంజీవి ప్రజాసేవ సమితి అధ్యక్షులు సాంబారి రాజేష్ అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అభిమాన సంఘం నాయకులు కందం సురేష్, కుమార్, అవినాష్, బండారి శ్రీనివాస్, నాగేందర్, తో పాటు అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొని స్థానిక తెలంగాణ ట్యాంక్ చౌరస్తాలో, షాపింగ్ కాంప్లెక్స్ ఏరియాలో స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు.

# పచ్చునూరు హత్య కేసు నిందితుల అరెస్ట్

**- ప్రస్తుతానికి పదమూడు మందిపై కేసు నమోదు- 09 మంది నిందితుల అరెస్ట్.. రిమాండుకు తరలింపు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం పచ్చునూరు గ్రామానికి చెందిన గోపు ప్రశాంత్ రెడ్డి హత్య గత నెల 28 వ తేదీన జరిగిన విషయం విధితమే.దీనికి గల ముఖ్య కారణం వ్యక్తిగత కక్షలే అని విచారణలో తేలిందని కరీంనగర్ రూరల్ ఏసీపీ పి. వెంకటరమణ తెలిపారు. మృతుడి సోదరుడైన గోపు శ్యామ్ సుందర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన మానకొండూరు పోలీసులు విచారణ చేపట్టారు. కరీంనగర్ రూరల్ ఏసీపీ కథనం ప్రకారం మానకొండూరు మండలం పచ్చునూరు గ్రామానికి చెందిన మద్దెల వెంకటేష్ ,బండి సాయిలు అనే ఇరువురి మధ్య గత కొన్ని సంవత్సరాలుగా ఇంటి స్థల భూ వివాదం ఉండేదని , అట్టి విషయం లో పలుమార్లు వారివురికి పంచాయతీ జరిగిందని అయితే బండి సాయిలుకు మద్దతుగా గోపు ప్రశాంత్ రెడ్డి ఉండగా , మద్దెల వెంకటేష్ కి మద్దతుగా హత్యలో ప్రధాన నిందితులైన నన్నవేనీ రమేష్, గాజు శంకర్ లు వున్నారని అప్పటినుండే వారి మధ్య విభేదాలు తలెత్తాయని అన్నారు. గతంలో జరిగిన ఇదే భూమి పంచాయితీలో గాజు శంకర్ , మృతుడు గోపు ప్రశాంత్ రెడ్డి ని కొటాటదని దానితో వీరి మధ్య వివాదం మరింత ముదిరిం దని తెలిపారు. దీనితో ఒకరినొకరు తిట్టుకోవడం, బెదిరింపులకు పాల్పడడంతో ప్రధాన నిందితుడు నన్నవేనీ రమేష్ , గాజు శంకర్ లకు మరియు మృతుడికి మధ్య కక్ష పెంచుకున్నారని విచారణలో తేలిందన్నారు. ఈ విధంగా అడ్డుగా వున్న గోపు ప్రశాంత్ రెడ్డిని ఎలాగైనా అడ్డుతొలగించుకోవాలని లేని పక్షములో గోపు ప్రశాంత్ రెడ్డి నుండి రమేష్ ,అతని కుటుంబానికి ప్రాణ హాని



ఉందని గ్రహించి, నిర్ణయించుకుని పథకం ప్రకారం ప్రధాన నిందితుడైన నన్నవేనీ రమేష్ తో పాటు అతని స్నేహితులు గాజు శంకర్ , మద్దెల వెంకటేష్ , మరికొంతమందైన రమేష్ అనుచరులతో గోపు ప్రశాంత్ రెడ్డిని చంపాలనే ఉద్దేశంతో పథకం ప్రకారం గత నెల 28 వ తేదీన పచ్చునూరు గ్రామములో వెతకగా , ఉదయం 05. 30 గంటలకు ఉటూర్ గ్రామంలో మృతుడు ఉన్నాడని అతని ఆచూకీ తెలుసుకుని అతడిని వెంబడించి కిరాతకంగా కొట్టి , గర్రెపల్లి గ్రామ శివారులోని మానేరు వాగు సమీపంలో హత్య చేశారని అంగీకరించినట్లు తెలిపారని అన్నారు.

1. నన్నవేనీ రమేష్ మానకొండూర్ మండలం పచ్చునూరు ప్రస్తుతం రేకుర్తి
2 సుల్తానాబాద్ కి చెందిన అంతడుపుల సాయి కృష్ణ ఏ ఎస్ కె భాయ్
3. తాండ్ర మహేష్ మానకొండూర్ మండలం లక్ష్మీపూర్
4. కూరాకుల అనిల్ మానకొండూర్ మండలం పచ్చునూరు
5. సర్దార్ కుల్దీప్ సింగ్ ఏ కార్తీక్ కరీంనగర్ కిసాన్ నగర్
6. పొన్నాల మనోహర్ సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం
7. ఏరుకొండ మహేష్ హుజురాబాద్ మండలం ఇప్పలనర్సింగాపూర్ ప్రస్తుతం కరీంనగర్ లోని పద్మశాలి నగర్
8. కొమ్మడవేని హరీష్ కరీంనగర్ కోతిరాంపూర్ పోచమ్మవాడ
9. ఒడ్నలా యజ్ఞేశ్ గంగాధర మండలం పాతికుంటపల్లి. లను అల్గునూర్ క్రాస్ రోడ్డు వద్ద అదుపులోకి తీసుకున్నామని , మిగిలిన నలుగురు పరారీలో వున్నారని తెలిపారు. 10. గాజు శంకర్ మానకొండూర్ మండలం పచునూరు
11. సుకే ఉదయ్ కుమార్ ఏ చింటు మానకొండూరు మండలం లక్ష్మీపూర్
12. మద్దెల వెంకటేష్ మానకొండూర్ మండలం పచునూరు
13. నన్నవేనీ భాగ్యలక్ష్మిలు హత్యలో ప్రత్యక్షంగా పరోక్షంగా పాల్గొన్నారని, మృతుడి హత్యకు కారణమయ్యారని విచారణలో తేలిందని వీరిపై ఐపీఎస్ 147, 148,364,302, 506,201, 212,109,120–బి రెడ్ విత్ 149 సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసి ప్రస్తుతానికి మొదటి తొమ్మిది మందిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచి రిమాండ్ కు తరలించామని, మిగిలిన వారు పరారీలో వున్నారని రూరల్ ఏసీపీ వెంకటరమణ తెలిపారు. ఈ కేసులో విచారణ ఇంకా కొనసాగుతున్నదని, పూర్తి స్థాయిలో విచారణ జరిపి హత్యకు కారణమైన ఏ ఒక్కరిని వదిలి పెట్ట బోమని ప్రతి ఒక్క నిందితుడికి శిక్ష పడేలా చర్యలు చేపడతా మన్నారు. హత్యకు ఉపయోగించిన ఒక స్విఫ్ట్ కారు, ఒక బ్లాక్ కలర్ మాడిఫైడ్ జీప్ , రెండు టూ వీలర్లను , 06 స్మార్ట్ ఫోనులు , రెండు కత్తులను స్వాధీన పరుచుకున్నామని తెలిపారు. కేసులో ప్రధాన నిందితులని గుర్తించి అరెస్ట్ చేసి రిమాండుకు తరలించు టకు కృషి చేసిన ఇన్స్పెక్టర్ మానకొండూరు, సిబ్బందిని రూరల్ ఏసీపీ అభినందించారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ముత్యాల జగన్ రెడ్డి

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండల కేంద్రంలోని పత్తి దుర్గా ప్రసాద్ భార్య అయినటువంటి పత్తి మమత ఇటీవల మరణించగా బుదవారం మానకొండూర్ అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను, మృతిరాలి తండ్రి టేకు జోగయ్య, సోదరుడు టేకు అనిల్ ను కలిసి పరామర్శించి, వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నగునూరి శంకర్, నాయకులు మునిగంటి సత్తయ్య, బామండ్ల రాజు, బోయిని మల్లయ్య, పుల్లెల రాము, గంట గౌతమ్, కుర్ర హరీష్, మఠం రాజు, బుర్ర రవి తదితరులు పాల్గొన్నారు.



## కోర్టు ఆవరణలో మొక్కలు నాటిన న్యాయమూర్తి

**సూర్య, హుజురాబాద్**

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం హుజురాబాద్ కోర్టు ఆవరణలో ఫస్ట్ క్లాస్ అడిషనల్ జెఎంఎఫ్సి న్యాయమూర్తి పద్మ సాయి శ్రీ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలని అన్నారు. మొక్కలు నాటడం వల్ల పర్యావరణం బాగుపడుతుందని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోస్కుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మట్టెల తిరుపతి, ఏజిపి కేతరి శ్రీనివాస్ రెడ్డి, బార్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు పులుగు లింగారెడ్డి, బార్ మహిళా ప్రతినిధి భూషణ్, మౌనిక, న్యాయవాది కామని సమ్మయ్య పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ పంట సాగుపై అవగాహన సదస్సు

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామంలో బుధవారం ఉద్యాన, వ్యవసాయ శాఖ, లోహియా ఎడిబుల్ ఆయిల్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ పంట సాగు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయిల్ ఫామ్ సాంకేతిక సలహాదారు డాక్టర్ యాగాస్ రంగనాయకులు మాట్లాడుతూ రాబోయే తరాలకు ఆయిల్ ఫామ్ సాగు బంగారు భవిష్యత్తుకు నాంది పలకనుందని అన్నారు. ఈ పంట సాగు వల్ల రైతులకు మంచి నికరాదాయం లభించి ఆర్థికంగా రైతు బలపడే అవకాశం ఉందన్నారు. ఆయిల్ ఫామ్ చట్టం 1993 రైతులకు ఏర్పాటు చేసిందన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కన్నబోయిన మహేందర్ యాదవ్ ని ఉత్తమ రైతుగా ఎంపిక చేసి ఘనంగా సత్కరించారు. అనంతరం కెవికె జమ్మికుంట శాస్త్రవేత్త వేణుగోపాల్ మాట్లాడుతూ ఇతర పంటలతో పోలిస్తే ఆయిల్ ఫామ్ పంట వల్ల రైతుకు లాభం చేకూరే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి వి. అయిలయ్య, జిల్లా రీజినల్ మేనేజర్ కె. విజయభర, ఎడ్ల విజయ్ కుమార్, క్లస్టర్ ఏఈవో అనూష, ఆయిల్ ఫామ్ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ వేణు, రైతులు పాల్గొన్నారు.

## స్వాధార్ హోమ్ లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని స్వాదార్ హోమ్ లో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలు కార్బన్ డై యాక్సైడ్ ను గ్రహించి మన జీవితానికి కావలసిన ఆక్సిజన్ ని అందిస్తాయని ప్రతి మనిషి ఒక మొక్కను నాటి పర్యావరణాన్ని రక్షించాలని, వృక్షో రక్షిత రక్షితః వృక్షాలను మనం రక్షిస్తే మనల్ని వృక్షాలు రక్షిస్తాయని ఈ సందర్భంగా తెలిపారు. ఇప్పుడు వాతావరణంలో వస్తున్న మార్పులకి మనము వృక్షాలని నిర్లక్ష్యం చేయడమే కారణమని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి తో పాటు లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, స్వాదార్ హోమ్ నిర్వాహకులు పాల్గొన్నారు.



## మైనారిటీ రెసిడెన్షియల్ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలి

**- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య**

**05 సూర్య కరీంనగర్ టౌన్**

ప్రభుత్వ మోడల్ స్కూల్లో వివిధ విభాగాలలో పనిచేసే నాన్ టీచింగ్ కార్మికుల సమావేశం కరీంనగర్ లోని బద్దఎల్లారెడ్డి భవన్ లో మీరజ్ హుస్సేన్ అధ్యక్షతన జిల్లా జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని మైనారిటీ కార్మికులకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడం లేదని దీనివల్ల చాలామంది కార్మికులు చాలీచాలని జీవనం కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈపీఎఫ్ సౌకర్యం, ఇన్సూరెన్స్ సౌకర్యం అధికారుల వేధింపులు అరికట్టాలని అలాగే 2024 -25 సంవత్సరంలో నూతన విద్య సంవత్సరంలో గతంలో పనిచేసినటువంటి కార్మికులందరినీ విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ గత ప్రభుత్వానికి అనేక సమస్యల పైన విన్నవించడం జరిగిందని కానీ ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక ఆశలతో ఈ ప్రభుత్వానికి కార్మిక లోకం మద్దతు తెలిపిందని కొత్తగా ఏర్పాటు అయిన ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఉద్యోగ భద్రత కనీస వేతనం వెంటనే కల్పించుటకు తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో ఏఐటిసి జిల్లా అధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చయ్య యాదవ్, ఎలకపల్లి శ్రీకాంత్, మీరజ్ హుస్సేన్ ,స్రవంతి, నజీర్,స్వప్న అరుణ, హాయ్ రా బేగం ప్రవీణ్ సరస్వతి ఎస్.కె ఆనంద్ హమీద్, ఖలీల్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉమ్మడి జిల్లామైనార్టీ నాన్ టీచింగ్ కార్మికులకన్వీనర్ గా ఎలుక పెల్లి శ్రీకాంత్,కోకన్వీనర్ గా మీరజ్ హుస్సేన్ లతోపాటు 21 మంది కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని సమ్మయ్య తెలిపారు.





## ఎంపీ ఆఫీసులో జనజాతర

**- బండి సంజయ్ కు అభినందనల వెల్లువ**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ ఎంపీగా భారీ మెజారిటీతో గెలుపొందిన బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ ను కలిసి అభినందించేందుకు ఈరోజు ప్రజలు, కార్యకర్తలు, నాయకులు భారీ ఎత్తున తరలివచ్చారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంతోపాటు రాష్ట్రం నలుమూలల నుండి తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలతో ఎంపీ కార్యాలయం సందడిగా మారింది. ఉదయం నుండే జన జాతర మొదలైంది. పొద్దున్నే సంజయ్ నివాసం వద్దకు భారీగా జనం తరలివచ్చారు. అక్కడి నుండి ఎంపీ కార్యాలయానికి వచ్చిన బండి సంజయ్ ను మధ్యాహ్నం వరకు విరామం లేకుండా ప్రజలు, నాయకులు కలిసి శాలువా కప్పి, పూల బొకేలు అందించి అభినందనలు తెలిపారు. సుదూర ప్రాంతాల నుండి సైతం రాష్ట్ర నాయకులు తరలి వచ్చి సంజయ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి, బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు అఫ్సర్ పాషా, జనగాం జిల్లా అధ్యక్షులు దశమంత్ రెడ్డితోపాటు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం, ఎల్ఐసీ ఏజెంట్ల సంఘం, యాదవ, గౌడ, మున్నూరుకాపు, దళిత, బీసీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి సంజయ్ ను కలిసి అభినందనలు తెలిపారు. సంజయ్ తో కలిసి ఫోటోలు దిగారు. జనం తాకిడితో ఎంపీ కార్యాలయం జాతరను తలపించింది. ఉదయం నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎంపీ కార్యాలయంలోనే ఉన్న బండి సంజయ్ సాయంత్రం హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు.

# నేడే అర్బన్ బ్యాంక్ ఎన్నికలు

## - ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రధాన రాజకీయ పార్టీలు

## - ప్యానల్ ఏర్పాటు చేసి ప్రచారాల నిర్వహణ- ఓటు రేటు మూడువేల పై మాటేనని టాక్..

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల పట్టణంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన సహకార అర్బన్ బ్యాంక్ పాలకవర్గ ఎన్నికలు నేడే జరగనున్నాయి. ప్రధాన రాజకీయ పార్టీలు అన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ ఎన్నికలు స్థానిక సంస్థల ఎన్నికలను తలపింపజేస్తున్నాయి. పార్టీ గుర్తులకు సంబంధం లేకుండా జరిగే సహకార సంస్థ ఎన్నికలే అయినా ప్రధాన పార్టీలు తాము బలపరుస్తున్న అభ్యర్థులతో ప్యానల్ లు ఏర్పాటు చేసి ప్రచారాలు నిర్వహించాయి. సిరిసిల్ల ప్రాంతంలో పట్టున్న బిఆర్ఎస్ తో పాటు బిజెపి పార్టీలు తమ అభ్యర్థుల ప్యానల్ లను ప్రకటించి ప్రచారాన్ని ముమ్మరంగా చేశాయి. కాంగ్రెస్ పార్టీ కూడా తాము బలపరుస్తున్న అభ్యర్థుల గెలుపు కోసం రంగంలోకి దిగింది. ఆరు రోజులపాటు కొనసాగిన ప్రచార పర్వం ముగిసిపోగా నేడు అభ్యర్థుల భవితవ్యం తేలనుంది. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు స్థానిక విద్యానగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో పోలింగ్ నిర్వహించనున్నారు. అనంతరం ఓట్లను లెక్కించి గెలుపొందిన అభ్యర్థుల పేర్లను ప్రకటిస్తారు.

### -ఓటు రేటు 3000 పై మాటే..

మరోవైపు అర్బన్ బ్యాంకు సభ్యత్వం ఉన్న ఓటర్లకు డిమాండ్ చాలా పెరిగిపోయింది. ఒక్క ఓటు రేటు 3,000 కు పైమాటేనని సిరిసిల్లలో టాక్ వినిపిస్తోంది. పార్లమెంటు ఎన్నికల్లో సైతం రాజకీయ పార్టీలు డబ్బుల పంపిణీ చేయడంతో అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో డబ్బులు ఇస్తే కానీ



పోలింగ్ బూతులకు కదిలేది లేదని ఓటర్లు భీష్మించుకున్నట్టు సమాచారం. సహకార సంస్థ ఎన్నికల్లో డబ్బు పంపిణీ పై ఎటువంటి ఆంక్షలు లేకపోవడంతో ఈ ఎన్నికల్లో ధన ప్రవాహం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ఇప్పటికే పలువురు అభ్యర్థులు ఓటర్లకు డబ్బుల పంపిణీ ప్రారంభించినట్లు సమాచారం. మరి కొంతమంది అభ్యర్థులు ఉదయం నుండి డబ్బులు ఇచ్చి ఓటర్లను పోలింగ్ బూత్ కు తరలించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

### -చైర్మన్ పదవిపై సర్వత్రా ఉత్కంఠ

సిరిసిల్ల అంతట అర్బన్ బ్యాంకు చైర్మన్ ఎవరు అవుతారన్న తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ప్రధాన పార్టీలైన బిఆర్ఎస్,బిజెపిలు తమ ప్యానల్ లను ఏర్పాటు చేయడంతో ఆయా పార్టీల తరఫున చైర్మన్ అభ్యర్థులు ఎవరో తెలిసిపోయింది. బిఆర్ఎస్ ప్యానల్ గెలిస్తే చైర్మన్ గా రాపెల్లి లక్ష్మీనారాయణను ప్రకటించగా,బీజేపీ ప్యానల్ గెలిస్తే చైర్మన్గా పత్తిపాక సురేష్ ను ప్రకటించారు. మరోవైపు రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ నుంచి ఎవరు చైర్మన్ అభ్యర్థి అన్న విషయంలో స్పష్టత కొరబడింది. అయితే పార్టీల ప్యానల్ లుగా అభ్యర్థులు గెలవక అన్ని పార్టీల నుండి తలా కొంతమంది అభ్యర్థులు గెలిస్తే చైర్మన్ అభ్యర్థి ఎంపిక రసవత్తరంగా



మారనుంది. ఎట్టి పరిస్థితుల్లో అర్బన్ బ్యాంక్ చైర్మన్ పదవిని చేజిక్కించుకోవాలని పావులు కదుపుతున్న రాజకీయ పార్టీలు,చైర్మన్ ఎన్నిక కోసం ఎంత డబ్బు ఖర్చు పెట్టడానికైనా వెనకాడడం లేదన్నది ప్రస్తుతం సిరిసిల్లలో నడుస్తున్న టాక్ ఆఫ్ ద టౌన్.

## బీరప్ప కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు

**సూర్య వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ రూరల్ మండలంలోని ఎదురుగట్ల గ్రామంలో బుధవారం జరిగిన బీరప్ప-కామరాతి కళ్యాణం, నాగవల్లి కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. కురుమ కుల బాంధవుడు ఎగుర్ల శ్రీనివాస్ పిలుపు మేరకు చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్, వేములవాడ రూరల్ మండల వైస్ ఎంపీపీ జక్కుల కవిత- తిరుపతి లతో పాటు మరికొంత మంది ప్రముఖులు బీరప్ప కళ్యాణ వేడుకల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏనుగుల శ్రీనివాస్, నాయకులు గుంటి కనకయ్య, గుంటి అంజి,ముద్దాల పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

## హోరెత్తిస్తున్న అర్బన్ బ్యాంక్ ప్రచారం

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ కు జరుగుతున్న ఎన్నికల్లో భాగంగా 12 డివిజన్లో అభ్యర్థులు ఎవరికి వారు ప్రచారంలో దూసుకుపోతున్నారు. గత వారం రోజుల నుండి జరుగుతున్న ఈ ఎన్నికల ప్రచారానికి నేటితో తెరపడనుంది. 12 డివిజన్లలో రెండు డివిజనన్లు మహిళలకు కేటాయించగా,మహిళలు ముమ్మరంగా ప్రచారంలో పాల్గొన్నారు.

## క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

**-జడ్పిటిసి నాగం కుమార్**

**సూర్య చందుర్తి**



క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని చందుర్తి జడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ అన్నారు,చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంతపురి బాలు నిర్వహిస్తున్న అది శ్రీనన్న మండల వాలీబాల్ టోర్నమెంట్ ను జడ్పీటీసీ నాగం కుమార్ బుధవారం ప్రారంభించారు, ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ గ్రామీణ యువత క్రీడలపై దృష్టి సారించాలన్నారు, క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందన్నారు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాలు టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు, టోర్నమెంట్ ను నిర్వహించిన ముందుగా క్రీడాకారులకు క్రీడా దుస్తులను సంతపురి బాలు పంపిణి చేశారు...ఈ కార్యక్రమంలో నాయకులు మల్యాల నర్సయ్య, ఏరెడ్డి వెంకట్ రెడ్డి, నేతికుంట తిరుపతి, సంకోజీ హరీష్ దారం బాల్ రెడ్డి, మనోహర్, ముద్దల రాము, అమరబండ సాయికుమార్ క్రీడాకారులు నితిన్, వంశీ, హేమంత్, అజయ్ ప్రశాంత్, శ్యామ్,గోవర్ధన్ శ్రావణ్, సునీల్,అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి మనోహర్ రెడ్డి పరామర్శ

**సూర్య వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ కు చెందిన న్యాయవాది కందుల క్రాంతి తండ్రి కందుల శంకర్ (58) స్వర్గస్థులైన నేపథ్యంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పరామర్శించిన వారిలో ఏనుగు మనోహర్ రెడ్డి తో పాటుగా సుంకపాక రాజు, మహేష్, విజయ్ యాదవ్,తదితర నాయకులు ఉన్నారు.

### మాస శివరాత్రి సందర్భంగా

## రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు

**సూర్య వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారికి మాస శివరాత్రి ని పురస్కరించుకొని మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేక పూజలను ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం స్వామివారి కళ్యాణ మండపంలో మహాలింగార్చన పూజ కార్యక్రమాలు సైతం శాస్త్రోక్తంగా చేస్తున్నట్లు, ప్రతీ మాసశివరాత్రికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మాస శివరాత్రి పర్వదినాన స్వామివారిని భక్తులు దర్శించుకుంటే సకల శుభాలు కలుగుతాయని పురాణాలు చెబుతున్నాయని అర్చకులు వెల్లడించారు.

## ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**-ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మజ**

**సూర్య గంభీరావుపేట**



ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని గంభీరావుపేట మండలం లింగన్నపేట సెక్టార్ లోని 24 అంగన్వాడి కేంద్రాలలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మజ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాలలో మొక్కలు నాటి పర్యావరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముచ్చర్ల గ్రామంలో సూపర్వైజర్ పద్మజ పాల్గొని పర్యావరణం దినోత్సవ సందర్భంగా పర్యావరణంపై తల్లులకు చిన్నారులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, గాలి నీరు ఆకాశం అగ్ని భూమి పంచభూతాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మొక్కల ద్వారానే మనకు ప్రాణవాయువు ఆహారం లభిస్తుందని మొక్కలు పెంచడం వలన కాలుష్య నివారణ జరిగి పర్యావరణం సురక్షితంగా ఉంటుందని సూచించారు. ప్లాస్టిక్ భూమిలో వేయడం వలన భూమి కలషితమవుతుందని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకోవాలని ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ కప్పులు వాడటం వలన పర్యావరణం కలుషితమై క్యాన్సర్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సుకన్య లక్ష్మి లలిత లతో పాటు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**-జిల్లా జడ్జి ప్రేమలత**

**సూర్య సిరిసిల్ల టౌన్**



ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిరిసిల్ల కోర్టు ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిరిసిల్ల కోర్టు ఆవరణలో జిల్లా జడ్జి ప్రేమలత మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడుకోవాలని ప్రతి ఇంటిలో ఒక మొక్కను నాటాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు మొక్కను నాటడంతో పాటు సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలని అప్పుడే పర్యావరణ సమతుల్యత పెరుగుతుందని అన్నారు.

# ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించాలి..

**- చెట్లను ఇష్టారాజ్యాంగా నరికి వేయవద్దు.. - ప్రతి ఇంటా ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు నిర్మించుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని, తద్వారా మానవాళికి ఎంతో ప్రయోజనం కలుగుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కరీంనగర్ రూరల్ మండలం చామనపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలందరూ పెద్ద ఎత్తున మొక్కల పెంపకం చేపట్టా లని సూచించారు. మహిళా సంఘాలు తలుచుకుంటే ఏ పనైనా సాధ్యమవుతుందని పేర్కొన్నారు. పర్యావరణం దెబ్బతినకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎన్నో సంవత్సరాలుగా పెంచిన చెట్లను ఇష్టం వచ్చినట్లు నరికి వేయవద్దని, చిన్నపిల్లలను పెంచినట్లు వాటిని చూసుకోవాలని



పేర్కొన్నారు. పొలాల్లో వరి కొయ్యలను కాల్చి వేయవద్దని, ఇలా చేస్తే చెట్లు దెబ్బతింటాయని తెలిపారు. చెట్లతోనే మానవాళికి ఎంతో ప్రయోజనం చేకూరుతున్నదని చెప్పారు. ప్రతి ఇంట్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని, కూరగాయల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. అలాగే ఇంకుడు గుంతలు, మరుగు దొడ్లు నిర్మించుకోవాలని, పచ్చదనం పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. ఎక్కడపడితే అక్కడ గ్రామాల్లో చెత్తను పడేయవద్దని సూచించారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఉపాధి హామీ పథకం ద్వారా అనేక పనులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కుక్కలు, కోతుల పట్ల దయ చూపాలని, వాటికి తగిన ఆహారం అందించాలని సూచించారు. ప్రజలందరం కలిసి పర్యావరణాన్ని కాపాడుకుందామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతోనే మానవాళికి ఎంతో లాభం చేకూరుతుందని పేర్కొన్నారు. ప్రతి ఇంటి నుంచే పర్యావరణ పరిరక్షణకు శ్రీకారం చుట్టాలని, అలాగే పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గ్రామాల్లో విస్తృతంగా మొక్కల పెంపకం చేపట్టాలని పేర్కొన్నారు. ఉపాధి పనులను కూలీలు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ శ్రీధర్, డీపీఓ రవీందర్, ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, యూనిసెఫ్ జిల్లా కోఆర్డినేటర్ కిషన్ స్వామి, ఎంపీడీవో సంజీవరావు, ఎంపీఓ జగన్మోహన్ రెడ్డి, ఈజీఎస్ ఏపీవో శోభారాణి, ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి నా బాధ్యత పెంచింది

**- చివరి శ్వాస వరకు ప్రజా సేవలో ఉంటా - ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**సూర్య జగిత్యాల**

ఓటమి నా బాధ్యత పెంచింది చివరి శ్వాస వరకు ప్రజా సేవలో ఉంటా అని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల పట్టణంలోని ఇందిరా భవన్ లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి బుధవారం ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ పార్టీ రాజకీయ లబ్ధి కొరకు మత విద్వేషాలు రెచ్చగొట్టాలని ప్రయత్నించిందన్నారు. ముస్లిం లను బూచిగా చూపి హిందూ ఓట్లను మభ్యమెట్టి రాజకీయాలు చేశారని ఆరోపించారు. రెండు నెలల్లో అబ్కి బార్ చార్ సౌ పార్ ను మూడు వందల లోపు తీసుకువచ్చాం. అదే సమయం లో కాంగ్రెస్ సంఖ్య పెంచుకున్నాం అన్నారు. యుపి లో ఇండియా కూటమే అధ్యదిక స్థానాలు



గెలుచుకుంది, హిందువులకే కాకుండా యావత్ ప్రపంచనికి శ్రీరాముడు ఆదర్శ మూర్తి కానీ రాజకీయాలకు వాడుకోవడం స్థానికులు జీర్ణించుకోలేక పోయారన్నారు. నార్త్ ఇండియా లో మోడీ అంటే ఎవరో తెలిసిపోయింది. ఇండియా కూటమి ఈ స్థాయికి రావడం రాహుల్ గాంధీ విజయమే అన్నారు. స్వంతంగా కాంగ్రెస్ 99 సీట్లు సాధించడం సంతోషకరం, ప్రభుత్వ వైఫల్యం ఎండగట్టే విధంగా రాహుల్ పని చేస్తారని ఆశిస్తున్నాం అన్నారు. 2023 ఎన్నికల తో పోలిస్తే కాంగ్రెస్ ఓటు షేర్ పెరిగిందన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్వగ్రామంలో కాంగ్రెస్ కు 40 శాతం ఓట్లు షేర్ చేసుకున్నాం. అక్కడ ఓటు బీజేపి కి షేర్ చేసుకోకపోవడం తో మాకు ఓట్లు వచ్చాయన్నారు. ఇదే విధంగా జగిత్యాల నియోజక వర్గం లో ఓటింగ్ జరిగితే 40 వేల మెజార్టీ వచ్చేది. మాకు 10 శాతం ఓట్లు పెరిగినా బిఆర్ఎస్ ఓట్లు 16 శాతం బీజేపి కి పోల్ అయినట్లు వివరించారు. మరో ఆరు నెలల వరకు శాసన మండలి సభ్యుడిగా సేవా చేస్తా తదుపరి నాకున్న అనుభవం తో సేవ చేస్తా నాకు పోటీగా దేవుడిని తెచ్చి ముందు పెట్టారు. దీంతో దేవుడికి తల వంచాల్సి వచ్చిందన్నారు.

# నీట్ -2024 ఫలితాలలో "అల్ఫోర్స్" అఖండ విజయం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నీట్-2024 ఫలితాలలో మా అల్ఫోర్స్ విద్యార్థులు అత్యద్భుత మార్కులు సాధించారు. ఎన్.హేమంత్ 691 మార్కులు సాధించగా, వి. హాసిని 671, డి.పూజిత 650, ఎన్. కౌశిక్ రెడ్డి 647, పి.అక్షర రెడ్డి 639, వి. శ్రీముఖి 619, మరియాసభ 619, ఏ.శ్రీవర్థిని 613, యమ్.కమాలికాప్రీతి 613, ఎన్. జ్ఞానద 604, ఏ. అమరేందర్ 598, బి.హాసిత 595, కె. శ్రీవిద్య 582, యమ్.డి. అఫ్షాన్ ఖాన్ 579, ఎన్.సాయిప్రతిజ్ఞ 573, యమ్. ప్రతిమ 571, పి.శ్రీనాథ్ 566, షేక్ ఉమ్రా 561, తేజస్వీని 560, మహీన్ నజ్మీన్ 560 మార్కులు సాధించారు. కె.సుహృదాఘవ పి.డబ్లు. డి కేటగిరిలో జాతీయస్థాయిలో 675 వ ర్యాంకు సాధించారు.నీట్ కోచింగ్లో DOCTORS-30 ప్రత్యేక ప్రోగ్రామ్ ద్వారా కోచింగ్ను అందించిన రెండవసంవత్సరములో ఆల్ఫోర్స్ విజయపరంపర కొనసాగుతుంది. 10 మంది విద్యార్థులు 600 అపై మార్కులు, 20 మంది విద్యార్థులు 560 అపై మార్కులు, 41 మంది విద్యార్థులు 500 అపై మార్కులు, 86 మంది విద్యార్థులు 450 అపై మార్కులు సాధించడము



విశేషం. సుమారుగా130 మంది విద్యార్థులు వివిధ ప్రతిష్టాత్మక మెడికల్ కళాశాలలలో సీట్లు సాధించగలరని ఈ సందర్భంగా ఆల్ఫోర్స్" విద్యాసంస్థలు చైర్మెన్ డా.వి. నరేందర్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటిష్ట ప్రణాళికతో విద్యాబోదన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల అకుంటిత దీక్ష, పట్టుదల, కృషి వల్ల ఇంతటి ఘన విజయం సాధించడం జరిగింది. తక్కువ మంది విద్యార్థులతో అధికముగాసీట్లు సాధించడం అల్ఫోర్స్ విజయాలకు నిదర్శనం. నీట్ అయిన ఐఐటి అయిన విద్యార్థులను విజయమార్గంలో నడిపిస్తున్న సంస్థ అల్ఫోర్స్. ఇంతవరకు ప్రకటించబడిన అన్ని ఫలితాలలో అల్ఫోర్స్ ముందంజలో ఉండడం గమనార్హం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రములో విద్యాభివృద్ధికై కృషి చేస్తున్న అల్ఫోర్ను తల్లిదండ్రులు ప్రోత్సహిస్తూ తమ పిల్లలను అల్ఫోర్స్ చేర్పిస్తున్నందుకు వారికి మన స్ఫూర్తిగా కృతజ్ఞతాభినందనలు తెలియజే శారు. రాబోయే కాలములో అత్యధిక మంది విద్యార్థులను మెడికల్, ఐఐటి, ఎన్.ఐ.టిలలో సీట్లు సాధించే విధముగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భముగా తెలియజేయుచున్నాను. ర్యాంకులు సాధించిన మా అల్ఫోర్స్ అణీము త్యాలను అభినందిస్తూన్నాను. ఇంతటి విజయా నికి తోడ్పడిన అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేయుచున్ననని తెలిపారు.



# NEET- 2024 ఫలితాలలో శ్రీ చైతన్య విద్యాసంస్థల ప్రభంజనం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నీట్-2024 ఫలితాలలో జాతీయ స్థాయిలో శ్రీ చైతన్య విద్యార్థులు అద్భుత మార్కులు సాధించారు. ముజామిల్ ఖాన్ 633, సి. హెచ్ చందన 533, అజ్మీరా రాజు 530, మిట్ట సిరివెన్నెల 524,కాలబోయిన అర్జున్ 517, రెశ్వంత్ రెడ్డి 510 మార్కులు, 400 పైనా 15 మంది విద్యార్థులు సాధించినందుకు శ్రీ చైతన్య చైర్మన్ రమేశ్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ NEET-2024 పరీక్షకు హాజరు అయిన వారిలో 60% మంది విద్యార్థినీ విద్యార్థులు క్వాలిఫై అయినారు. అనునిత్యం పర్యవేక్షణ, నీట్ పరీక్ష నిర్వహించే వరకు శ్రీచైతన్య విద్యార్థులలో అత్మస్థైర్యం నింపడం వలన ఇంతటి ఘన విజయం సాధించగలిగాం అని అన్నారు.శ్రీ చైతన్య విద్యార్థులు డాక్టర్ సీట్ సాధించడంలో తమ సత్తా చాటారు. మా శ్రీచైతన్య విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి ప్రతిష్టాత్మక విజయం సాధించారు. సంస్థ స్థాపించిన నాటి నుండి అన్ని పోటీ పరీక్షలలో శ్రీ చైతన్య విద్యార్థులు రాణిస్తున్నందుకుఅనందం వ్యక్తపరుసున్నామనీ అన్నారు. నీట్-2024 లో అత్యున్నత మార్కులు సాధించిన మా శ్రీ చైతన్య అణిముత్యాలను, వారితల్లిదండ్రులను చైర్మన్ రమేశ్ రెడ్డి అభినంది ంచారు. ఈ విజయ సాధనకు ప్రత్యక్షంగా పరోక్షంగా తోడ్పడిన మా శ్రీచైతన్య ఆధ్యాపక బృందానికి అభినందనలు తెలియజేశారు.ఇట్టి కార్యక్ర మంలో శ్రీ చైతన్య కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, డీన్ జగన్ మోహన్ రెడ్డి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, రాధాక్రిష్ణ, మోహన్రావు,ఎజియం శ్రీనివాస్, అధ్యాపక, అధ్యాపేతర బృందం పాల్గొన్నారు.

# 2.05 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్న నీల్వాయి పోలీసులు

**-పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు**

**సూర్య-గోదావరిఖని:**

మంచిర్యాల జిల్లా నీల్వాయి పోలీసులు, వ్యవసాయ అధికారులు సంయుక్తంగా వేమనపల్లిలో ఫెర్రీ పాయింట్ వద్ద ఎద్దుల బండి ద్వారా తీసుకు వెళుతున్న 2.05 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఇక్కడి పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహారాష్ట్రకు చెందిన కోలా సాయికిరణ్, కోలా రమేష్, సుమిత్, జంగా సంపత్ అనే వ్యక్తులు రూ.6,75,000 విలువగల నకిలీ పత్తి విత్తనాలను మంచిర్యాల జిల్లాలో విక్రయించి అధిక లాభం పొందేందుకు తీసుకో వస్తున్నట్లు తెలిపారు. పక్కా సంవత్సరం అందుకున్న పోలీసులు వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి వారిని పట్టుకునేందుకు ప్రయత్నించగా నకిలీ పత్తి విత్తనాలను రవాణా చేస్తున్న నిందితుడు కోలా సాయికిరణ్ పట్టుకోగా పోలీసులను చూసి మిగతా నిందితులు పారిపోయినట్లు సీపీ తెలిపారు. పట్టుబడ్డ విత్తనాలను మహారాష్ట్ర రాష్ట్రానికి చెందిన తాలా కేకేడే ద్వారా సరఫరా చేసినట్లు గుర్తించడం జరిగిందని చెప్పారు. నకిలీ విత్తనాలు, నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన నీల్వాయి ఎస్సై శ్యామ్ పటేల్, కానిస్టేబుల్ రాజేందర్, రాజశేఖర్ ను సీపీ శ్రీనివాసులు ప్రత్యేకంగా అభినందించి రివార్డ్ అందజేశారు. ఈ మీడియా సమావేశంలో మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్, కమిషనరేట్ అడిషనల్ డిసిపి (అడ్మిన్) సి.రాజు, జైపూర్ ఏసిపి ఏ.వెంకటేశ్వర్లు, చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్, నీల్వాయి ఎస్సై శ్యామ్ పటేల్ పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరిది

**సూర్య, హుజురాబాద్**

ప్రపంచాన్ని కాలుష్యం నుండి కాపాడాలంటే పర్యావరణ పరిరక్షణ అవసరమని, అది ప్రతి ఒక్కరి బాధ్యత అని సామాజిక కార్యకర్త నలుబాల వేణు గోపాల్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం హుజురాబాద్ పట్టణంలో ఆయన సైకిల్ పై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుని తప్పిదాల వల్ల అనేక సమస్యలు ఏర్పడుతున్నాయని, కాలుష్యం పెరిగిపోయిందని, దానికి విరుగుడుగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని అన్నారు.

**-సన వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో...**

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని బోర్నపల్లి లో గల 14 వ, 24వ వార్డులలో సన వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పర్యావరణం పై అవగాహన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సన వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు మహమ్మద్ అస్మభాను, మహమ్మద్ సలాముద్దీన్, రిసోర్స్ పర్సన్ ఆలేటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



**- సబ్ జైల్లో మొక్కలు నాటిన జైలర్....**

పర్యావరణ దినోత్సవము సందర్భంగా సబ్ జైలు ఆవరణలో బుధవారం సబ్ జైల్ జైలర్ గణేష్, అంగన్ వాడి టీచర్ జ్యోతిరాణి, ప్రకృతి వైద్యులు బోళ్ల సుధాకర్ లు మొక్కలు నాటారు.

## అడ్మిషన్ ఆదిత్య జూనియర్ కళాశాలలో
## క్లాసులు ఆకాష్ జూనియర్ కళాశాలలో పట్టించుకోని ఇంటర్మీడియట్ అధికారులు
### -ఆదిత్య కళాశాల గుర్తింపును వెంటనే రద్దు చేయాలి - ఏఐవైఎఫ్ డిమాండ్

**సూర్య కరీంనగర్ టౌన్**

అడ్మిషన్ ఆదిత్య జూనియర్ కళాశాలలో... క్లాసులు ఆకాష్ జూనియర్ కళాశాలలో...అయిన ఇంటర్మీడియట్ అధికారులు పట్టించుకోవడం లేదని..వెంటనే ఆదిత్య కళాశాల గుర్తింపును వెంటనే రద్దు చేయాలనీ ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బోనగిరి మహేందర్, ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్ లు మాట్లాడుతూకరీంనగర్ నగరంలో ఆర్టీసీ వర్క్ షాప్ దగ్గర రేకుర్తి వెళ్ళు దారిలో గల ఆదిత్య జూనియర్ కళాశాల యజమాన్యం పూర్తిగా విద్యార్థులను తప్పుదారి పట్టిస్తూధని అన్నారు. అడ్మిషన్లు మాత్రం ఈ యొక్క కళాశాల పేరు మీద రిసిప్ట్ కట్ చేసి ఇవ్వడం జరుగుతుందని విద్యార్థులకు స్పెన్సర్ షాపింగ్ మాల్ లో గల ఆకాష్ జూనియర్ కళాశాలలో తరగతులను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇంత నిసిగ్గుగా నిబంధనలు తుంగలో తొక్కి తరగతులు నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం సిగ్గుచేటని బోనగిరి మహేందర్, బ్రాహ్మణ పెల్లి యుగంధర్ లు విమర్శించారు.కళాశాల ఎక్కడ ఉంటే అక్కడ తరగతులు నిర్వహించాలి కానీ ఒక కళాశాల విద్యార్థులు మరో కళాశాలలో తరగతులు నిర్వహించడం నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కడ మేనని వెంటనే కళాశాలపై చర్యలు తీసుకోవాలని, ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులు వెంటనే ఆకాష్ జూనియర్ కళాశాల లో తరగతులు నిర్వహిస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆదిత్య, ఆకాష్ జూనియర్ కళాశాలల ముందు ఆందోళన నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.







## కాలుష్యాన్ని తగ్గించాలి

**సూర్య, హుజురాబాద్ రూరల్**

పర్యావరణ రక్షణ మనందరి బాధ్యత అని, కాలుష్యాన్ని తగ్గించినప్పుడే ఇది సాధ్యమవుతుందని వరంగల్ జాతీయ సాంకేతిక సంస్థ మెకానికల్ ప్రొఫెసర్ డాక్టర్ అంబా ప్రసాద్ అన్నారు. బుధవారం హుజురాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పరిష్కరించుకొని మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో ల్యాండ్ రిస్టోరేషన్ డిజార్టిఫీకేషన్ అండ్ డాట్ రెజిలియన్స్ అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూమి పరిరక్షణ ఎంతో భూమిని పరిరక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. మానవ జీవనమునకు ఎంతో అనుకూలంగా ఉన్న, ఎంతో ముఖ్యమని భూమిని పరిశ్రమలు మొదలగు నిర్మాణముల వలన కాలుష్యంను పెంచి మానవ నివాసమునకు ఇబ్బందికర పరిస్థితులను సృష్టిస్తున్నామని, మన జీవన విధానం ప్రకృతి మీద ఎంతో ఆధారపడి ఉంటుందని అన్నారు. ఆరోగ్య వంతమైన జీవితంకు చక్కటి పర్యావరణం ఎంతో ముఖ్యమని, భావి ఇంజ నీర్లు ఈ విషయాన్ని ఎంతో శ్రద్ధగా తీసుకొని పర్యావరణ పరిరక్షణ గురించి తెలుసుకొని ప్రచారం చేయాలన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే. శంకర్ మాట్లాడుతూ గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ మొదలగు పర్యావరణ విపత్తుల ద్వారా భూమి ఉష్ణోగ్రత రోజురోజుకు పెరుగుతున్నదని, మన జీవనానికి ఎంతో ఇబ్బందికరంగా ఉంటుందని, ఉష్ణోగ్రత పెరగడం వలన నీరు అందు బాటులో లేకుండా పోతుందని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. ఈశ్వ రయ్య మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణాన్ని మనం కాపాడాలని, మన చుట్టూ ఉన్న ప్రాంతాన్ని ఎంతో పరి శుభ్రముగా ఉంచి చెత్తాచెదారం లేకుండా చాలా శుభ్రముగా ఉంచి చెట్లను నాటి వాటిని పెంచాలని, మానవ ఆరోగ్యము మన పరిశుభ్రత వలన ఆధాం^పడి ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో మెకానికల్ విభాగాధిపతి డాక్ట ర్ ఎంవి సతీష్ కుమార్, ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ సెక్రటరీ డాక్టర్ రామచంద్రారెడ్డి, కళాశాల అకాడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ జి. మల్లయ్య, డాక్టర్ ఏవి. గిరిధర్, అడ్వైజర్ వి. రవి కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

**సూర్య, జమ్మికుంట రూరల్**

జమ్మికుంట మండలంలోని వెంకటేశ్వర్ల పల్లి గ్రామానికి చెందిన కార్తీక్ (26) అనే యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తండ్రి పోల్సాని సంపత్ రావు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... పొల్సాని కార్తీక్ హైదరాబాద్ లో టెక్ మహేంద్ర కంపెనీలో ఉద్యోగం చేస్తూ ఉండేవాడనీ ఆదివారం తిరుపతి పోదామని రమ్మంటే రానని చెప్పాడనీ, మేము తిరుపతిలో ఉన్నప్పుడు నా కొడుకు కార్తీక్ రూ. 50 వేలు కావాలని అడిగాడనీ ఇంటికి వచ్చాక ఇస్తా అని అన్నాననీ తెలిపారు. బుధవారం ఉదయం పొల్సాని సాగర్ రావు ఫోన్ చేసి కార్తీక్ రాత్రి ఏదో పురుగుల మందు తాగి ఇంటిముందు పచ్చగా కక్కి మంచం మీద చనిపోయి పడి ఉన్నాడని తెలిపారని అన్నారు. నా అల్లుడు నా కొడుకు ఫోన్ చెక్ చేయగా తనకు అప్పులు బాగా ఉన్నందున అప్పు తీర్చలేనని జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి చనిపోతున్నానని అందులో ఉందని, దరఖాస్తు ఇవ్వగా జమ్మికుంట సీఐ వరగంటి రవి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గోహత్య చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి
### - విశ్వహిందూ పరిషత్

**సూర్య, హుజురాబద్ రూరల్**



రాష్ట్రంలో గో సంపదను కాపాడడానికి ప్రభుత్వం గో హత్య నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు పరచాలని విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు కంకణాల రమేష్ రెడ్డి అన్నారు. బుధవారం హుజురాబాద్ మండలం కనుకుల గిద్దలో వి.హెచ్.పి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో గో రక్షణకు అనేక చట్టాలు ఉన్నాయని, చట్ట వ్యతిరేకంగా గోవులను వధశాలకు అక్రమంగా తరలించే వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు. ప్రతి గ్రామంలోని గోహత్యచట్టాలు అందరికీ తెలిసేలా ప్రచారం చేయాలన్నారు. ఈ సందర్భంగా గో రక్షక పోస్టర్ ను వారు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా గోరక్ష ప్రముఖులు రావుల అనిల్, మండల కార్యదర్శి భాషబోయిన చంద్రయ్య, వివిధ గ్రామాల అధ్యక్షులు రావుల సురేష్, పల్లె ప్రతాప్ రెడ్డి, బండ సంతోష్, బోయిన కొండల్, చిదిరాల సుధాకర్ రెడ్డి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## కరీంనగర్ పార్లమెంట్ రికార్డ్ బ్రేక్ చేసిన బండి సంజయ్

**సూర్య, ఇల్లందకుంట**

ఇల్లందకుంట మండల కేంద్రంలోని కనగర్తి గ్రామంలో బండి సంజయ్ కుమార్ భారీ మెజారిటీ సాధించి రెండోసారి గెలుపొందడం తో బీజేపీ సీనియర్ యువ నాయకులు మట్ట పవన్ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా యువ నాయకులు మట్ట పవన్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ స్థానంలో ఇప్పటివరకు గెలిచిన వారిలో అత్యధిక ఓట్లతో గెలిచి ఎంపీగా బండి సంజయ్ రికార్డు నమోదు చేసుకున్నారన్నారు. ఇంతకు ముందు ఇక్కడ భారాస (అప్పటి తెరాస) నుంచి 2014లో బోయినపల్లి వినోద్ కుమార్ 2,05,077 ఓట్ల మెజారిటీతో గెలుపొందారని, అంతకుముందు 2006లో జరిగిన ఉప ఎన్నికలో కేసీఆర్ 2,01,077 ఓట్ల ఆధిక్యతను అందుకున్నారన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థలో కార్పొరేటర్ గా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన సంజయ్, రెండోసారి పార్లమెంట్ లో అడుగుపెట్టడాన్ని ఒక భారతీయ జనతా పార్టీ నికార్సైన కార్యకర్తగా గర్విస్తున్నామని అన్నారు. సంజయ్ కి మా కనగర్తి గ్రామం నుండి మంచి మెజారిటీ ఇచ్చిన ప్రజలందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం బాణాసంచా కాల్చి, డప్పు చప్పుళ్ళతో గ్రామం మొత్తం తిరిగి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ యువ నాయకులు మట్ట పవన్ రెడ్డి, బాల్ రెడ్డి, బండి రాజు, రామంచ సంపత్, దురిషెట్ట ఓంకార్, ఈరబోయిన సతీశ్, మట్ట సుధాకర్ రెడ్డి, దేవునూరి కిరణ్, వట్టెపల్లి శరత్ చంద్ర, కంచం రాజయ్య, బండి ఐలయ్య, భాస్కర్, పోలూ సంపత్, సప్పిడి సతీశ్, జీడి మహేందర్, వేముల అశోక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ తో ప్రైవేట్ ఉద్యోగి రఘు మృతి
### - దిక్కులేనిదైన కుటుంబం

**సూర్య, హుజురాబాద్**



ఆ కుటుంబ%శీ%తో విధి ఆడుకుంది... ప్రైవేట్ ఉద్యోగం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న రఘు ని క్యాన్సర్ వ్యాధి కబళించింది. వ్యాధి చికిత్సకు తన సర్వస్వం ఖర్చు చేసిన తగ్గకపోవడం.... అంత్యక్రియలకు సైతం డబ్బులేని ధైనస్థితి నెలకొంది. హుజురాబాద్ పట్టణంలోని ఆర్టీసీ బస్సు డిపో సమీపంలో నివసిస్తున్న గాజుల రఘు (38) ఓ ప్రైవేట్ కళాశాలలో లెక్చరర్ గా పనిచేస్తున్నాడు. రఘు తండ్రి సోడాలు అమ్ముతూ కుటుంబానికి ఆసరా గా నిలిచేవారు. అతను కూడా అనారోగ్యం పాలయ్యారు. రఘుకు క్యాన్సర్ వ్యాధి సోకడంతో వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ చివరికి బసవ రామ తారక ఆసుపత్రిలో చికిత్స పొందాడు. చికిత్స కోసం బాగా ఖర్చు చేశాడు. క్యాన్సర్ తో ఇంట్లోనే ఉంటుండడంతో కుటుంబం గడవడం తీవ్ర ఇబ్బంది అయ్యేది. కాగా మంగళవారం రాత్రి రఘు మృతి చెందాడు. మృతుడికి భార్య రజిత, ఏడాది పాప, రెండు సంవత్సరాల కుమారుడు ఉన్నారు. కుటుంబ పెద్ద మరణించడంతో వారు దిక్కులేని వారయ్యారు. చేతిలో చిల్లిగవ్వ లేని పరిస్థితి తయారైంది. అంత్యక్రియలకు కూడా డబ్బు లేకపోవడంతో ఇతరుల పై ఆధారపడే కడుదారిద్య పరిస్థితి నెలకొంది. కడు బీద పరిస్థితిలో ఉన్న ఆ కుటుంబాన్ని దాతలు, నాయకులు, ప్రభుత్వం ఆదుకోవాలని రఘు భార్య రజిత వేడుకుంటుంది. ఆ కుటుంబానికి సహాయం చేయాలనే దాతలు ఫోన్ పే, గూగుల్ పే 9966008681 (గాజుల రఘు) ఆర్థిక సహాయం అందించవచ్చు.

## అనుమతి లేని లేఅవుట్లలో ప్లాట్లను కొనుగోలు చేయకూడదు

**సూర్య- కోరుట్ల**

అనుమతి లేని లేఔట్ లో ప్లాట్లను కొనరాదని మున్సిపల్ కమిషనర్ బి .తిరుపతి పట్టణ ప్రజ లను కోరారు. పట్టణంలో లేఅవుట్ లేని సర్వే నెంబర్లు అయినా 790, 791 ,792, 794 లలో గల ప్లాట్లను కొనుగోలు చేయవద్దని ఆయన తెలిపారు. అక్రమ లే అవుట్ లలో మున్సిపల్ అనుమతులు ఇవ్వబడవని మున్సిపల్ ఆధ్వర్యంలో అలాంటి వారికి ఎలాంటి మౌలిక వసతులు కల్పించబడవని, అలాగేఅభివృద్ధి పనులు కూడా జరగవని తెలిపారు . ఈ లేఔట్లలో ఎలాంటి రిజిస్ట్రేషన్లు కూడా చేయకూడదని కోరుట్ల సబ్ రిజిస్టార్ కూడా లేక పంపించామని అన్నారు .పట్టణ ప్రజలు సహకరించి పట్టణ అభివృద్ధి కోసం తోడ్పడాలని కమిషనర్ కోరారు.

# మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు..

## - రక్తదానం చేసిన పలువురు కాంగ్రెస్ నాయకులు..

**సూర్య బోయినపల్లి.**

బోయినపల్లి మండల కేంద్రంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి , టపాసులు పేల్చి ,స్వీట్ పంపిణీ చేశారు అనంతరం పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయగా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్ ,మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి తో పాటు దాదాపు 20 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మరెన్నో పుట్టినరోజులు జరుపుకుంటూ మరింత ఉన్నత పదవులు చేపట్టాలని ఆకర్షించారు .నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్ , ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్ , సెస్ డైరెక్టర్ ,కొట్టపల్లి సుధాకర్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పల్లి లక్ష్మీపతి గౌడ్ ,ఎంపిటిసి ఉయ్యాల శ్రీనివాస్,నాయకులు ఏనుగుల కనకయ్య, బాలగోని శ్రీనివాస్ గౌడ్,నాగుల వంశీ, అనుముల హరిక్రిష్ణ,బోయిని ఎల్లేష్ యాదవ్ , సంభలక్ష్మి రాజం , కొనుకటీ మధుకర్,ఎమిరెడ్డి సురేందర్ రెడ్డి,కంకణాల పురుషోత్తం రెడ్డి, గంద్రటీ శ్రీనివాస్,ఒంటెల గోపాల్ రెడ్డి,కొమ్మనబోయిన సువిన్ యాదవ్ ,జంగం అంజయ్య, జంగ సత్యం, ఆక్కనపల్లి కరుణాకర్, మాది శెట్టి జనార్దన్,పిట్టల రమేష్,అమ్మిగల్ల గోపాల్,నిమ్మ వినోద్ రెడ్డి,ల్యాగల దేవయ్య,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి,పొత్తూరి మహేందర్, నల్లగొండ ప్రవీణ్,నజీర్ ఏనుగుల ప్రశాంత్ , గుంటీ జలంధర్,కల్లేపల్లి సతీష్ , దండు రవి,మల్లారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,జాగిరి వెంకటేష్,ప్రదీప్ , బొయిని మల్లేశం,పర్శరాం,మహిపాల్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి,గంగిపెల్లి లచ్చయ్యా,మెరుపుల మహేష్ ,భాస్కర్ రెడ్డి ,ప్రశాంత్ ,మహమ్మద్ ,భూమయ్య,రాకేష్ , జాగిరీ శోభన్ ,దేవయ్య , మంద వెంకటేష్ ,రాజు, దూస జనార్దన్ ,మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## అరవింద్ గెలుపు పై సంబరాలు..

**సూర్య మెట్‌పల్లి:-**



నిజామాబాద్ ఎంపీ గా ధర్మపురి అరవింద్ గెలుపొందడం తో భారతీయ జనతా పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. పట్టణంలోని పాత బస్టాండ్ శాస్త్రి చౌరస్తా వద్ద టపాకాయలు పేల్చి మిఠాయిలు పంపి ణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్‌లు మాట్లాడుతూ. నిజామాబాద్ ఎంపీ గా ధర్మపురి అరవింద్ అత్యధిక మెజారిటీతో గెలుపొందడం, నరేంద్ర మోడీ మళ్ళీ ప్రధాని కావడం శుభపరిణామం అని ఎంపీ అరవింద్ గెలుపుకు సహకరించిన కోరుట్ల, మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దొనికేల నవీన్.బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ యాదగిరి బాబు, కౌన్సిలర్స్ చెట్లపల్లి మీనా,జిల్లా అధికార ప్రతినిధి వడ్డేపల్లి శ్రీనివాస్, పార్లమెంటు కో కన్వీనర్ గుంటుక సదాశివం, కౌన్సిలర్ మర్రి పోచయ్య, గంప శ్రీనివాస్, సుంకేట విజయ్,కుడుకల రఘు,చెట్లపల్లి సత్యనారాయణ గౌడ్,బొడ్ల నరేష్,రమేష్ యాదవ్, బొడ్ల నాగేష్ ,తోకల సత్యనారాయణ, కృష్ణమూర్తి,కలికోట శ్రీకాంత్, తోకల గంగా నరసయ్య, ఆనంద్, రాజయ్య,నరేందర్, మద్దెల లావణ్య, పుల్ల సౌజన్య, సోమిరెడ్డి సునీత ,తప్పేటి రజిని , జుంగుల అనిల్,తోట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఆఫ్ లైన్ లోనే పదోన్నతులు, బదిలీలు నిర్వహించాలి

**సూర్య జగిత్యాల**



ఉపాధ్యాయుల పదోన్నతులు,బదిలీల ప్రక్రియకు తెలంగాణ విద్యాశాఖ జూన్ 7నుండి జూన్ 20 వరకు బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ నిర్వహించాలని కమీషనర్ కు మౌఖిక ఆదేశాలిచ్చిన ప్రభుత్వం కు ధన్యవాదాలు తెలుపు తున్నట్టు తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గంగాధరి మహేష్,ప్రధాన కార్యదర్శి సర్వ సతీశ్,కోశాధికారి గొల్లపల్లి మహేష్ గౌడ్ సంయుక్తంగా బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. పదోన్నతులు, బదిలీల కోసం ఎన్నో సంవత్సరాలు గా ఉపాధ్యాయులు ఎదురు చూస్తున్నరని ప్రభుత్వం యుద్ధప్రాతిపాదికన బదిలీలు,పదోన్నతులు ప్రక్రియను చేపడుతుండడంతో ఉపాధ్యాయులంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. బదిలీలు పదోన్నతులు ఆఫ్ లైన్ లో నిర్వహించాలని కోరారు. గతంలో జిల్లాలు పెద్దవి గా ఉండడం కారణం గా ఆన్లైన్ విధానం లో బదిలీలు జరిపారని కానీ వాస్తవ రూపం లోకి వచ్చేసరికి ఆన్లైన్ విధానం విఫలం అయిందన్నారు. ఇప్పుడు జిల్లాల విస్తీర్ణం చాలా తగ్గినది, ఒక 2018 వారు తప్పితే మిగిలిన వారు అందరూ లాంగ్ స్టాండింగ్ వారు కావున దాదాపు తొంబై శాతం వారు అన్ని పాఠశాలల ను ఆన్లైన్ లో ఎన్నుకోవడం అత్యంత క్లిష్టమైన అంశం గా మారుతుందని తెలిపారు. గతంలో చాలా మంది ఉపాధ్యాయులకు కంప్యూటర్ పరిజ్ఞానం పై సరైన అవగాహన లేక ఆన్లైన్ లో జరిగిన పొరపాటుల వల్ల బదిలీలు,పదోన్నతుల లోవారు అనుకున్న చోటకు బదులుగా వేరే స్థానంకు బదిలీ అయి మనోవేదన తో విధులు నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే స్పౌజ్ బదిలీల్లో కూడా ఆన్లైన్ విధానంలో అనేక అనుమానాలకు, అవకతవకలకు అవకాశం ఉందని ఇది గతం లో చూశామని ఉపద్యాయులందరికి న్యాయం జరగాలన్నా ముఖ్యమంత్రి కాంగ్రెస్ ప్రభుత్వం గతం లో నిర్వహించిన విధం గా ఆఫ్ లైన్ లొ పారదర్శకంగా బదిలీలు,పదోన్నతులు నిర్వహించేలా చూడాలని విజ్ఞప్తి చేసారు.

## ముగిసిన గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్

**సూర్య కోరుట్ల**

మండలంలోని పైడిమడుగు గ్రామంలో గత నెల 31 నుండి గ్రామంలో నిర్వహి స్తున్న పి పి ఎల్ టోర్నమెంట్ బుధవారంతో ముగిసింది. ఈ టోర్నమెంట్ లో మూడు జట్లు పాల్గొనగా ప్రతి మ్యాచ్ రెండు లీగులుగా ఆడగా బుధవారం ఫైనల్ మ్యాచ్లో ఎం బి ఆర్ వారియర్స్ పైన తిరుపతి 11 జట్టు విజయం సాధించింది. విజయం సాధించిన వీరికి కప్పులను అంద జేశారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈ టోర్నీ నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.



## ప్రభాస్ భారతీయులు విరాళం

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని పోచమ్మ గుడికి ఉద్యోగరీత్య సింగపూర్ వెళ్లిన పలువురు తమవంతు విరాళంను పోచమ్మ గుడికి బుధవారం నాడు సింగపూర్ నుంచి ఇంటికి పోయిన మారుపాక సాయి కృష్ణ, గుడిపల్లి మహేష్ చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులకు 30000/- అందజేసినారు .ఇట్టి విరాళంలో సింగపూర్ లో ఉంటున్న బైరి రవి ,చల్ల కృష్ణ, నల్లవెల్లి నరేందర్ రెడ్డి, గుడిపల్లి శ్రీనివాస్, చీకట్ల తిరుపతి ,గుర్రం గంగాధర్, కటకం భూమరెడ్డి, మారుపాక నరసయ్య, గుడిపల్లి వెంకటేష్, గుర్రం చిన్న గంగాధర్, వి చంద్రశేఖర్ రెడ్డి, జి రమేష్ మరుపాక్ అబి ,ఊటుకూరి శ్రీనివాస్ రెడ్డి ,బైరి నిఖిల్ విరాళం అందజేసిన వారికి సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపినారు.

## కొండాపూర్ లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**సూర్య మేడిపల్లి**



జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 5నుండి12 వరకు వారం రోజులపాటు నిర్వహించే పచ్చదనం పరిశుభ్రత వారోత్సవా లలో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని ఉమ్మడి మేడిపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలకు పర్యావరణ పరిరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు.మండలంలోని కొండాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ సిబ్బంది ప్రతి వాడ వాడలా తిరుగుతూ ప్రజలకు పర్యావరణ పరిరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు.ఈ వర్షా కాలంలో 1000మొక్కలను నాటాలని లక్షాన్ని ప్రతిపాదించు కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఏస్ డీ ఇషాక్,ఏ ఎన్ ఎం సత్యవతి, ఆశా వర్కర్ లు భాగ్య,వసంత,వి ఓ లు సత్యం రావు ,త్రివేణి, మమత, అంగన్వాడీ రేఖ,కరోబార్ ప్రసాద్,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగుదేశం గెలుపుపై సంబరాలు...

**సూర్య మెట్‌పల్లి టౌన్**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా. పట్టణంలో టిడిపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. పట్టణంలోని పాత బస్టాండ్ శాస్త్రి చౌరస్తా వద్ద బాణసంచ కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ పార్లమెంటరీ తెలుగు యువత అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ బాబు,పట్టణ అధ్యక్షులు జరిపోతూల చందు, మల్లాపూర్ మండల అధ్యక్షులు ఎండి సాదుల్లా, కోవూరి వెంకట్రావు,పోతని సత్యం, మచ్చ లక్ష్మీపతి,తన్నీరు శ్రీనివాస్,లింగంపల్లి మహేష్,గుంజ శ్రీనివాస్, నరసింహ, బంగారు శ్రీహరి, టిడిపి పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## టిడిపి శ్రేణుల సంబరాలు

**సూర్య, కోరుట్ల టౌన్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో తెలుగు దేశం పార్టీ విజయ కేతనం ఎగురవేసినందుకు టిడిపి కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం సంబరాలు చేసారు. టపాసులు కాల్చి, కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణి చేసారు. అనంతరం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెదేపా రథసారధి చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టి, పాదయాత్రలో ప్రజల కష్ట నష్టాలు తెలుసుకొని ప్రజా యాత్రలో ఇచ్చిన హామీలను రాబోయే రోజుల్లో తెదేపా ప్రభుత్వం చేపట్టుతుందని, కేంద్రంలో కూడా చంద్ర బాబు ఆధ్వర్యంలో ఎన్డిఏ కూటమి ప్రభుత్వము ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ సమావేశంలో తెదేపా నాయకులు గజ్జల్లి రాజ గణేష్, ఎండి రఫీ ఉద్దీన్, కటకం మహాదేవ్, డాక్టర్ బాదం మోహన్, బాలే మారుతి, అంజయ్య, సిద్దు, ఎండి ఆసిఫ్, శంకర్, రాజేష్ ,చిల్వేరి మహేశ్వరి ,బి విజయ, ఎల్ రాణి, కే దివ్య ,లలిత, సదుమసుల శాంత, జ్యోతి, లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని నాచుపల్లి గ్రామంలో బుధవారం రోజు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలను కొడిమ్యాల ఎంపిపి మేన్నెని స్వర్ణలత రాజనర్సింగా రావు ఆధ్వర్యంలో చాలా ఘనంగ నిర్వహించారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఎంపిపి మేన్నెని స్వర్ణలత రాజనర్సింగా రావు తో పాటు మండలంలోని పలువురు నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కేక్ తినిపిచ్చి జన్మదిన శుభాకంక్షలు తెలియజేసారు. అనంతరం ఎంపిపి మేన్నెని స్వర్ణలత రాజనర్సింగా రావు ఆధ్వర్యం లో రక్త దానం నిర్వహించారు.పలువురు యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మేన్నెని స్వర్ణలత రాజనర్సింగా రావు,మండలం లోని పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు,పాల్గొన్నారు.



# పంచాయతీ కార్మికులను పస్తులుంచోద్దు

**-పెండింగ్ వేతనాల కోసం జూన్ 7 న కలెక్టరేట్ వద్ద ధర్నా - సిఐటియు రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి కోడం రమణ**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

గ్రామపంచాయతీ ఉద్యోగ,కార్మికులకు జిల్లాలో నెలల తరబడి వేతనాలు రాక వారి కుటుంబాలు పస్తులుండే పరిస్థితి నెలకొన్నదని సిఐటియు రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి కోడం రమణ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాల కోసం జూన్ 7న జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు.తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ %డ% వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం బుధవారం యూనియన్ అధ్యక్షులు మల్యాల నర్సయ్య అధ్యక్షతన బి.వై. నగర్ లోని కామ్రేడ్ అమృతలాల్ శుక్లా కార్మిక భవనంలో జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ , సిఐటియు జిల్లా నాయకులు అన్నల్దాస్ గణేష్ మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం కోసం గ్రామాలలో పేరుకుపోయిన చెత్తా , చెదారాన్ని ,



మురికి , వ్యర్థాలను రోజువారిగా శుభ్రం చేస్తున్న పంచాయతీ కార్మికులకు నెలనెలా వేతనాలు అందడం లేదని ఆరోపించారు. గ్రామాలలో నివసిస్తున్న ప్రజలకు మంచినీరు , విద్యుత్తు సరఫరా అందిస్తూ గ్రామాభివృద్ధిలో భాగంగా పన్నుల బిల్లులు వసూలు చేస్తూ సేవలందిస్తున్న గ్రామపంచాయతీ ఉద్యోగ , కార్మికుల సమస్యల పట్ల గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలన్నీ పరిష్కరిస్తుందని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు ఇంకా సమస్యలు ఎక్కువ అవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే చాలి చాలని వేతనాలతో కొట్టు మిట్టాడుతున్న గ్రామపంచాయతీ కార్మికులకు నెలలు తరబడి వేతనాలు రాకపోవడంతో వారి కుటుంబాలను పోషించుకోలేక,అప్పులు కూడా పుట్టక పస్తులు ఉండే పరిస్థితి నెలకొన్నదని అన్నారు.ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు , గ్రామాలలో పెండింగ్ లో ఉన్న గ్రామ పంచాయతీ ఉద్యోగ , కార్మికుల వేతనాలను వెంటనే పూర్తిస్థాయిలో అందించే విధంగా చర్యలు తీసుకోవాలని,లేకుంటే జూన్ 7 శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు లింగంపల్లి కృష్ణవేణి ,వర్కోలు మల్లయ్య ,నారపురం నర్సయ్య ,సందెల మహేష్ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోలీస్ హౌసింగ్ బోర్డు మాజీ చైర్మన్ దామోదర్ జన్మదిన వేడుకలు

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డు మాజీ చైర్మన్ కొల్లేటి దామోదర్ జన్మదిన వేడుకలను శ్రీ రాజరాజేశ్వర క్షేత్ర ఆర్యవైశ్య వాసవి అన్నపూర్ణ నిత్యాన్నదాన సత్రం ట్రస్ట్,వేములవాడ వాసవి అభ్యుదయ సంఘం వేములవాడ,అవోపా శాఖ వేములవాడ అధ్వర్యంలో సంయుక్తంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో కొల్లేటి దామోదర్ పుట్టినరోజు సందర్భంగా కోడె మొక్కులు చెల్లించుకొని వారు, వారి కుటుంబ సభ్యులందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని, ఆర్యవైశ్యుల అభ్యున్నతికి పాటుపడాలని ఆకాంక్షించి ,స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం దేవాలయం ముందు పేదలకు, యాచకులకు దాదాపు 200 మందికి అన్న దాన కార్య క్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో శ్రీ రాజరాజేశ్వర క్షేత్ర ఆర్యవైశ్య వాసవి అన్నపూర్ణ నిత్యాన్నదాన సత్రం వ్యవస్థాపక అధ్యక్షులు, వేము లవాడ దేవస్థానం మాజీ ధర్మకర్త తాటికొండ వాణి-పవన్ కుమార్ దంపతులు, దామోదర్ శ్రేయోభిలాషులు కొప్పుల లింగమూర్తి,వాసవి అభ్యుదయ సంఘం అధ్యక్షులు ఎర్ర శ్రీనివాస్, అవోపా వేములవాడ శాఖ అధ్యక్షులు వంగల మహేష్, వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు కటకం జనార్ధన్,వాసవి మిత్ర మండలి సభ్యులు కోటగిరి రాజేందర్, వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి జిల్లా రమేష్,అవోపా శాఖ కోశాధికారి ఆమెటి శ్రీనివాస్, సభ్యులు మద్ది సత్యనారాయణ,ఆమెటి చంద్రశేఖర్, వాసవి అభ్యుదయ సంఘం కోశాధికారి మంచాల రాజశేఖర్, వైశ్య సంఘం యువజన నాయకులు మేడిశెట్టి రోహిత్, వైశ్య మహిళా నాయకులు మేడిశెట్టి లత,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి శ్రేణుల సంబరాలు..

**సూర్య చిగురు మామిడి....**



చిగురుమామిడి మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ భారీ మెజార్టీతో గెలిచిన సందర్భంగా జై జై బిజెపి జయకేతనం బండి సంజయ్ అనుకుంటూ బీజేపీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో చేరి బాణా సంచాలు, టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి నిన్నా దాలు ఇస్తూ సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుపై భారీ మెజార్టీతో విజయం సాధించడం చాలా సంతోషం. హుస్నాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాల కంటే చిగురుమామిడి మండలం లో కాంగ్రెస్ కంటే బీజేపీకి ఎక్కువ ఓట్లు రావడం ఇక్కడి ప్రజల గొప్పతనం ఈ సందర్భంగా మండల ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మరో సారి బండి సంజయ్ కుమార్ కు ప్రతి ఒక్కరూ తమ అమూల్య మైన ఓట్లు వేసి భారీ మెజార్టీ ఇచ్చిన చిగురుమామిడి మండల ప్రజలకు,బీజేపీ అభిమానులకు,నాయకులు, కార్యకర్తలు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు,దన్యవాదాలు తెలిపారు.ఎంపీ బండి సంజయ్ కుమార్ చిగురుమామిడి మండలానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి పథంలో మండలాన్ని ముందుకు నడిపించాలని ఇందుకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంగోపాల్ రెడ్డి మరియు జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి మరియు ఇతర నాయకులు అందరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్,సిద్దిపేట జిల్లా ఓబీసీ మోర్చ అధ్యక్షులు బొమ్మగాని సతీష్, %దీజేవీ% నియోజకవర్గ కన్వీనర్ జేరిపోతూల శ్రీనివాస్,మండల ఉపాధ్యక్షులు కంది శంకర్,పడాల శ్రీనివాస్,ఓబీసీ మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు ముంజ చంద్రయ్య,బీజేపీ నాయకులు పోలోజు సంతోష్,మాజీ మండల అధ్యక్షులు అచ్చ రవీందర్ , పైడిపల్లి అంజయ్య,ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు గర్ధస్ సతీష్, నాయకులు బీమర లక్ష్మణ్,అధికార ప్రతినిధి గునుకుల మధుసూధన్ రెడ్డి,మండల కార్యదర్శి కంటే శ్రీనివాస్,మాజీ ఉపసర్పంచ్ లు భూదర్ధి మహేందర్, జంగా శ్రీనివాస్ రెడ్డి,బూత్ అధ్యక్షులు నిమ్మ రమాకాంత్ రెడ్డి,శ్యామకూర చేంద్ర శేఖర్, కోహేడ శేఖర్, పిరాల రవీందర్, గంద్రోత్ రామన్న, పింగిళి రామన్న,నడిగొట్టు కిరణ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ బస్సు సేవలను సద్వినియోగం చేసుకోవాలి..

**హుస్నాబాద్,పెర్కపల్లి హుజురాబాద్ మీదుగా ఆర్టీసీ సేవలు ప్రారంభం..**

**హర్షం వ్యక్తం చేస్తూ మంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తున్న ప్రజలు..**

**సైదాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

:హుస్నాబాద్ నుండి సర్వాయిపేట,ె ఎరుకపల్లె తదితర గ్రామాల మీదుగా హుజురాబాద్ వెళ్లే ఆర్టీసీ బస్సు సేవలను ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల మల్లేష్ యాదవ్,హుస్నాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు తెలిపారు.కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం పెరుకపల్లి గ్రామంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు బస్సు సౌకర్యం కల్పించగా ముత్యాల మల్లేష్ యాదవ్ జెండా ఊపి ప్రారంభించారు.దశాబ్దాల కాలంగా బస్సు సౌకర్యం లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన మంత్రి పొన్నం ఆర్టిసి అధికారులకు బస్సు వెయ్యాలని ఆదేశించారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పిస్తుందని,మహిళలు బస్సుల్లో ప్రయాణించి సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు కోరారు.ఆర్టీసీ అధికారులను,సిబ్బందికి పూలమాలలు వేసి శాలువాలు కప్పి ముత్యాల మల్లేష్ యాదవ్ ఘనంగా సత్కరించారు.అనంతరం ఆర్టిసి బస్సులో పెరికపల్లి నుండి హుస్నాబాద్ వరకు కాంగ్రెస్ నాయకులు ప్రయాణం చేసి ప్రయాణికుల్లో జోష్ నింపారు..తమ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్కు ఆయా గ్రామాల ప్రజలు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకురాలు,ప్రముఖ సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి,హుస్నాబాద్ మాజీసర్పంచ్ కేడం లింగమూర్తి,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాశవేణి రవీందర్,హుస్నాబాద్ కౌన్సిలర్ భూక్య సరోజన,న్యాయవాది చిత్తారి రవీందర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అక్కు శ్రీనివాస్,హుస్నాబాద్ డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు,హుజరాబాద్ ఎస్టిఐ మురళి,కంట్రోలర్ దయాల్ సింగ్,మండల కొమురయ్య, కానుగంటి బిక్షపతి,ఎండి సత్తార్,పోతరాజు ఈశ్వరయ్య, చిరంశెట్టి శ్రీనివాస్, పోతరాజు శంకరయ్య,వెంకటయ్య,తిప్పని కనకయ్య, చిన్నోళ్ళ శ్రీనివాస్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**సూర్య సిరిసిల్ల టౌన్**

తెలంగాణ సహజ వనరుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సహజ వనరుల పరిరక్షణ కోసం చేపట్టాల్సిన ఉద్యమాలపై చర్చించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని స్థానిక చేనేత వస్త్ర వ్యాపార సంఘ భవనంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు .తెలంగాణ సహజ వనరుల పరిరక్షణ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బొడ్డు దేవయ్య మాట్లాడుతూ సహజ వనరులను కొంతమంది బడా బాబులు తమ ఆర్థిక ప్రయోజనాల కోసం కొల్లగొడుతున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సహజ వనరులను ధ్వంసం చేస్తున్న వారిపై చట్టరీత్యా క్రిమినల్ కేసులు,పిడి యాక్ట్ పెట్టి నివారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందనగిరి గోపాల్,రాష్ట్ర కోశాధికారి వాసం మల్లేశం యాదవ్,ముస్తాబాద్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొంపల్లి సురేందర్రావు,మాజీ సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బుర్ర మల్లేశం గౌడ్,అంబేద్కర్ సంఘం సేవా సమితి రాష్ట్ర కోఆర్డినేటర్ మంగలి చంద్రమౌళి,ఏఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షులు కడారి రాములు, లంబాడి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు నరేష్ నాయక్, ఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర నాయకులు గుండా తామస్ ,ఎమ్మార్పీఎస్ నాయకులు తాళ్లపల్లి ప్రభాకర్,వంగపల్లి శ్రీనివాస్,ఉరవకొండ వేణు, చంద్రమౌళి, రాజు, మాజీ సర్పంచ్ ముస్కాన్ నందయ్య,అజ్జ వేణు,మాజీ సర్పంచ్,తంగళ్ళపల్లి దేవయ్య, చొప్పదండి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు..

**- రక్తదానం చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు..**

**సూర్య బోయినపల్లి/గంగాధర..**



చొప్పదండి నియోజకవర్గం శాసన సభ్యులు మేడిపల్లి సత్యం జన్మ దిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహిం చారు. గంగాధర క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సత్యం నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. క్యాంపు కార్యాలయంలో 30 మంది కార్యకర్తలు రక్తదానం చేశారు.శుభమస్తు ఫంక్షన్ హాల్లో నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు భోజనం ఏర్పాటు చేశారు.క్యాంపు కార్యాలయంతో పాటు చొప్పదండి నియోజకవర్గం లోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే పల్లి సత్యం జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. తన జన్మదినం సందర్భంగా బొకేలు శాలువాలు తీసుకురావద్దని ఎమ్మెల్యే సూచన మేరకు నాయకులు కార్యకర్తలు నోట్ బుక్స్, పెన్నులు తీసుకువచ్చి ఎమ్మెల్యే కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు అందజేస్తామని తెలిపారు.తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృతజ్ఞతలు తెలిపారు.

## అరవింద్ గెలుపు పై బీజేపీ నాయకుల హర్షం

**సూర్య, కోరుట్ల టౌన్**

పార్లమెంట్ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ అభ్యర్థి ధర్మపురి అరవింద్ గెలుపు పై కోరుట్ల బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేసారు. పట్టణ అధ్యక్షుడు బింగి వెంకటేష్ మాట్లాడుతూ ఈ విజయం వెనుక ప్రతి బీజేపీ కార్యకర్త తమ అకుంటిత శ్రమ మండుటెండలలో సైతం లెక్కచేయకుండా పార్టీ గెలుకోసం కష్టపడ్డ తీరును ఆయన కొనియడారు. కోరుట్ల పట్టణంలో 5 వేల ఓట్లు, నియోజకవర్గంలో 33 వేల ఓట్ల మెజారిటీ అందించిన ఓటర్లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఇట్యాల నవీన్ కుమార్, జిల్లా నాయకులు ఇందూరి తిరుమలవాసు, జక్కుల జగదీశ్వర్, కస్తూరి లక్ష్మి నారాయణ, తులసి కృష్ణ, పట్టణ ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్, గుద్దెటి రాజేందర్,కంటం ఉదయ్, పట్టణ కిసాన్ మోర్చ అధ్యక్షులు ఏళ్ళల నారాయణ రెడ్డి, దళిత మోర్చ అధ్యక్షులు బెక్కం అశోక్, బూత్ అధ్యక్షులు పత్తి సురేష్, దుర్గ ప్రసాద్, తైదల ప్రశాంత్, అక్మల్, చిట్యాల రాజేందర్, వాసం లోకేష్, గుండేటి శివ, కొండ నవీన్, మూల్క మణిరాజ్, నరేష్ మరియు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ , కాంగ్రెస్‌ల మధ్య సోషల్ " వార్ "

## రభసకు దారి తీసిన పోస్టులు

**సూర్య, హుజురాబాద్.**



పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత హుజురాబాద్ నియోజకవర్గం లో సోషల్ మీడియా పోస్టుల తో బి ఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య " వార్ " మొదలైంది. హుజురాబాద్ నియోజకవర్గం లో పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి అత్యధిక ఓట్లు రాగా రెండో స్థానంలో కాంగ్రెస్ పార్టీ మూడో స్థానంలో బిఆర్ఎస్ పార్టీ నిలిచింది. బిజెపి లో ఉత్సాహం నెలకొనగా, కాంగ్రెస్ పార్టీ గతంలో కన్నా మూడు వేల ఓట్లు తగ్గినప్పటికీ రెండో స్థానంలోకి రావడం వారికి బూస్టింగ్ వచ్చినట్లు అయింది. ఆరు నెలల వ్యవధిలోనే మొదటి స్థానంలో ఉన్న బి ఆర్ ఎస్ మూడో స్థానానికి పడిపోవడం వారిలో నైరాశ్యం నెలకొంది. అయితే బుధవారం బి.ఆర్.ఎస్. కాంగ్రెస్ పార్టీలు సోషల్ మీడియాలో పెడుతున్న పోస్టులతో ఒకరిపై ఒకరు ఆరోపణలు , ప్రత్యారోపనలు చేసుకుంటుండడంతో వేడి మొదలైంది. కాంగ్రెస్ ఇంచార్జ్ ప్రణవ్ బాబు స్వగ్రామంలో కాంగ్రెస్ పార్టీకి బిజెపి కన్నా తక్కువ ఓట్లు వచ్చాయని, కౌశిక్ రెడ్డి స్వగ్రామం వీణవంకలో కారుకు మెజార్టీ వచ్చిందని, ప్రణవ్ చాణిక్యం పనిచేయలేదని టిఆర్ఎస్ పోస్ట్ పెట్టగా, అసెంబ్లీ ఎన్నికల్లో 1300 మెజార్టీ వచ్చిన కౌశిక్ రెడ్డికి పార్లమెంట్ ఎన్నికల్లో 581 ఓట్లు వచ్చాయని అది కూడా మద్యం డబ్బు పంచితేనే అంటూ కాంగ్రెస్ పోస్టు పెట్టింది. దీంతో రెండు పార్టీల నాయకులు వాట్సాప్ గ్రూప్ లలో ఈ పోస్టులు పంపిస్తున్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజము ఓటమిని అంగీకరించే ధైర్యం నాయకులకుండాలని, తప్పొప్పులను సరి చేసుకోవాలి తప్ప, ఒకరిపై ఒకరు పోస్టులు పెట్టుకుంటూ హుజురాబాద్ నియోజకవర్గ ప్రశాంత వాతావరణన్ని దెబ్బతీయకూడదని రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు.లోక్ సభ ఎన్నికల్లో భాజపా గెలుపు హర్షణీయం...




## భాజపా జిల్లా దళిత మోర్చా అధ్యక్షుడు సంటి మహేష్

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్లజిల్లా, వేములవాడ పట్టణానికి చెందిన భాజపా దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు సంటి మహేష్ ఆధ్వర్యంలో పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సంటి మహేష్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో బండి సంజయ్ రెండవసారి ఎంపీగా, అలాగే దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ మూడవసారి గెలుపొందడం సంతోషంగా ఉందన్నారు.దేశానికి బిజెపి పార్టీ శ్రీరామ రక్ష అని ప్రజలు నమ్మి బిజెపి పార్టీకి ఓటేశారని అన్నారు. మూడవసారి ప్రధానిగా నరేంద్ర మోడీ ని ప్రజలు చూడాలని కోరుకున్నట్లుగానే జరిగిందని అన్నారు. బిజెపి పార్టీకి ఓటేసిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## ఎస్సీ ఎస్టీ కేసులో నిందితుడి రిమాండ్

**సూర్య మెట్‌పల్లి**

ఎస్సీ ఎస్టీ కేసులో నిందితుడిని రిమాండ్ చేసినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు.గత నెల 5 వ తేదీన తరి రాజశేఖర్, గట్టిపెల్లి రాజశేఖర్ అనే వ్యక్తులు పట్టణంలోని రెగుంట శివారులో అక్రమంగా మొరం తరలిస్తున్నారని సమాచారంతో అక్కడికి వెళ్ళగా అక్కడే ఉన్న పట్టణంలోని డిడి నగర్ కు చెందిన ఇరుగదిండ్ల వెంకటేష్ అనే వ్యక్తి తరి రాజశేఖర్ ను మీరు ఇక్కడికి ఎందుకు వచ్చారురా మిమ్మల్ని చంపేస్తాను అని బెదిరించి కులం పేరుతో దూషించాడని తరి రాజశేఖర్ ఇచ్చిన పిర్యాదు మేరకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం వెంకటేష్ ను రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## కరీంనగర్ ఎంపీగా రెండోసారి బండి గెలుపు

## వేములవాడలో అంబరాన్నంటిన బిజెపి సంబరాలు

**సూర్య, వేములవాడ**



కరీంనగర్ పార్లమెంట్ సభ్యులుగా బండి సంజయ్ కుమార్ రెండవసారి విజయకేతనం ఎగరవేయడంతో రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ రూరల్ మండలం బిజెపి అధ్యక్షుడు జక్కుల తిరుపతి ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి వేములవాడ పట్టణంలోని చెక్కపల్లి చౌరస్తా వద్ద టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీ బండి సంజయ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు. బండి సంజయ్ గెలుపు కోసం పనిచేసిన బిజెపి నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో మరో మారు బిజెపి ప్రభుత్వం ఏర్పడుతున్న సందర్భంగా నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానిగా అవుతు న్నారని సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రూరల్ మండల బీజేపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొల్లపల్లి రెడ్డి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మా పూర్ మండలం గొల్లపల్లి గ్రామంలోని జై హనుమాన్ రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవ ర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. ఈ సందర్భంగా అధ్యక్షులుగా పింగళి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కానిగాంటి మధుకర్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా జంగా రవీందర్ రెడ్డి, కోశాధికారిగా నీలం ఆదిరెడ్డి, సహాయ కార్యదర్శిగా కొమ్మెర సంతోష్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకోగా,వారితో పాటు కార్యవర్గ సభ్యులను, ముఖ్య సలహాదారులను ఎన్నుకున్నారు..ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ జై హనుమాన్ రెడ్డి సంక్షేమ సంఘం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు.అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు జై హనుమాన్ రెడ్డి సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జై హనుమాన్ రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే సత్యం జన్మదిన వేడుకలు

**సూర్య మల్యాల**



చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు సందర్భంగా బుధవారంమల్యాల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కేకు కట్ చేశారు అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి కాంగ్రెస్ నాయకులు దారం ఆదిరెడ్డి వీరబత్తిని శోభారాణి బత్తిని శ్రీనివాస్ గౌడ్ ముత్యం శంకర్ గౌడ్ లక్ష్మణ్ చారి నేరెళ్ల సతీష్ రెడ్డి దిండు ప్రవీణ్ కుమార్ మ్యాక లక్ష్మణ్ శనిగరపు తిరుపతి ముత్యాల నర్సింహారెడ్డి కటకం వినయ్ తాళ్ల హరినాథ్ కోలకాని మారుతి తదితరులు పాల్గొన్నారు

## జీవ వైవిధ్యం పెంపొందించుకోవాలి

**సూర్య చిగురు మామిడి**



మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో డబ్ల్యూ. డబ్ల్యూ. ఎఫ్ – నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ వారి బి. సి. ఐ మరియు ఎస్. యల్. యమ్.ప్రాజెక్టు ఆధ్వర్యంలో గ్రామ రైతులతో కలిసి18 రకాల విత్తనాలతో 6000 విత్తన బంతులు (సీడ్ బాల్స్ )ని తయారుచేసి పాండవుల గుట్ట పొట్టి గుట్టలపై వేయడం జరిగింది. దీనివల్ల వర్షం పడినప్పుడు విత్తనాలు మొలకెత్తి మొక్కలుగా తయారై రానున్న కాలంలో ఈ చెట్లు పండ్లు,కాయలు కాయడం వల్ల వన్యప్రాణులకు ఆహారంగా ఉపయోగపడుతుంది. వాటికి ఆహారం సమృద్ధిగా దొరకడం వల్ల రైతుల యొక్క పంట పొలాలు నష్టం చేయకుండా ఉండును.దీనివల్ల జీవవైవిధ్యం పెంపొందించుకోవచ్చని అలాగే రైతుల ఒదరూ ఉన్న చెట్లను కాపాడుకుంటూ అందరూ పండ్లు, ఇతర మొక్కలను నాటుకోవడం వల్ల వర్షాలు అధికంగా కురుస్తాయని , వాతావరణంలో ఉన్న వేడిని మరియు పర్యావరణ కాలుష్యం తగ్గిస్తాయని పి.యు మేనేజర్ సింధు గారు తెలుపడం జరిగింది . ఈ కార్యక్రమంలో సమన్వయ కర్తలు రామారావు, విష్ణువు, రమేష్,సాయికిరణ్, తిరుపతి, శ్రీనివాస్,జితేందరరెడ్డి, మౌనిక, మమత, సోనీ, రజితమరియు గ్రామ రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆది పరామర్శ

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణం,చింతలఠాణాకు చెందిన మైసయ్య, హనుమవ్వ,మామిండ్ల మల్లమ్మ,ఎదురుగట్ల మల్లేశం,కందుల శంకర్ లు ఇటీవల స్వర్గస్థులైన నేపథ్యం లో బుధవారం వారి వారి కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలిపి, మృతుల చిత్రపటాలకు నివాళులర్పించారు.ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్,కౌన్సిలర్ ఇప్పపుల అజయ్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకట స్వామి,పట్టణ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్,నాయకులు చిలుక రమేష్,పుల్కం రాజు, వస్తాది కృష్ణ,అంబాటి చందు,లక్ష్మి నాగభూషణం,కులకాని రాజు, దుర్గం పరశురాం, నాగుల మహేష్, అక్కనపల్లి నరేష్, తిరుపతి, సాబీర్, ఉన్నారు.

## క్రీడాలతోనే మానసిక ఉల్లాసం

### -డి.ఎస్.పి ఉమామహేశ్వరరావు..

**సూర్య మెట్‌పల్లి**



క్రీడారంగంలో మానవుడి మనుగడ ఎంతో ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇస్తుందని ప్రతి ఒక్క వ్యక్తి ఏదైనా ఒక క్రీడను ఎంచుకోవాలని డీఎస్పీ ఉమామహేశ్వరరావు అన్నారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఫోటో గ్రాఫర్ల ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ప్రారంభోత్సవ కార్యక్రమం లో మాట్లాడారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..చిన్న పిల్లలతో సహా చదువుతున్న యువతి, యువకులతో పాటు ఉద్యోగ,వృత్తి రీత్యా లో ఉన్న ప్రతి ఒక్కరికి క్రీడాలు ఎంతో ఉల్లాసం, ఆనందాన్ని అందిస్తుదని అన్నారు. అనంతరం టాస్ వేసి క్రికెట్ మ్యాచ్ ప్రారంభించిన డిఎస్పీ బ్యాట్ పట్టి క్రికెట్ ఆడారు. ఈ కార్యక్రమం లో మెట్‌పల్లి ఎస్ఐ చిరంజీవి, కెమెరా క్లబ్ గౌరవ అధ్యక్షుడు గుజ్జేటి శ్రీనివాస్,అధ్యక్షుడు పెరంబుజూర్ శ్రీధర్, ప్రధాన కార్యదర్శి రాజారపు గంగరాజు, ఉపాధ్యక్షులు పిట్ల రాంప్రసాద్, కోశాధికారి చిలువేరి మహేష్ గౌడ్, పట్టణ ఫోటోగ్రాఫర్స్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఫోటోగ్రాఫర్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.